

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 357 పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం - 02 - జూన్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba

## దేశంలో 3,758కి చేరిన కొవిడ్ యాక్టివ్ కేసులు..

- దేశ వ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 3,758కి పెరిగింది.
- రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తంగా 3758 యాక్టివ్ కేసులు ఉన్నట్లు అధికారులు



ఢిల్లీ: దేశంలో కొవిడ్ వ్యాప్తి రోజురోజుకీ పెరుగుతోంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం జూన్ 1న ఉదయం 8గంటల వరకు దేశ వ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 3,758కి పెరిగింది. వీటిలో అత్యధికంగా కేరళలోనే 1400 కేసులు ఉండగా.. మహారాష్ట్రలో 485, ఢిల్లీ 436, గుజరాత్ 320, పశ్చిమ బెంగాల్ 287, కర్ణాటక 238, ఆంధ్రప్రదేశ్23, తెలంగాణ 3 చొప్పున.. ఇలా పలు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తంగా 3758 యాక్టివ్ కేసులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అలాగే, ఈ ఏడాది కొవిడ్ సంబంధిత మరణాలు 28కి చేరాయి.

## ఆ పార్టీ సైకోలకు బుద్ధి మాత్రం రాలేదని



అమరావతి: కడప వేదికగా జరిగిన మహానాడు సూపర్ సక్సెస్‌ను వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని

కడప వేదికగా మహానాడు సూపర్ సక్సెస్‌ను వైసీపీ, ఆ పార్టీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

ఏపీ విద్యా శాఖ మంత్రిగా లోకేశ్ చేపట్టిన సంస్కరణలు చూసి ఓర్వలేని స్థితికి ఆ పార్టీ దిగజారిందని మండిపడ్డారు.

వైసీపీ మాత్రం క్రిమినల్ ఐడియాలజీని ఆవిష్కరిస్తోందని మండిపడ్డారు.

# ముస్లిం ఓట్ల కోసమే ఆపరేషన్ సిందూర్?పై విమర్శలు'

## మమతపై అమిత్? షా ఫైర్?

- 2026లో వచ్చే ఎన్నికల్లో ఆమెకు తగిన గుణపాఠం చెప్పాలని
- మమతా బెనర్జీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పదవీకాలం 2026తో ముగుస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోస్యం
- రాష్ట్రానికి చెందిన వ్యక్తులు పహల్గాం ఉగ్రదాడిలో మరణించినా నిశబ్దంగానే ఉన్నారని మండిపడ్డారు.
- మమతా బెనర్జీ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో వందలాది మంది బీజేపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారు."




ఢిల్లీ: బంగాల్? ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. బుజ్జగింపు రాజకీయాల కోసమే మమతా బెనర్జీ వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తుందన్నారు. ఆపరేషన్? సిందూర్?ను విమర్శించేది కూడా బంగాల్?లోని ముస్లీం ఓట్? బ్యాంక్? కోసమేన్నారు. కోల్?కతాలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు.

## ఊహించని దాడి..

# ఏకంగా 40 యుద్ధ విమానాలు ధ్వంసం!




రష్యా మీద ఊహించని రేంజ్‌లో దాడులకు తెగబడింది ఉక్రెయిన్. ఆ దేశంలోని వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని పెద్ద ఎత్తున డ్రోన్లతో అటాక్ చేసింది. తూర్పు సైబీరియా బోర్డర్‌లోని సైనిక స్థావరాలను టార్గెట్‌గా చేసుకున్న ఉక్రెయిన్.. సుదీర్ఘ దూరం ప్రయాణించగలిగే సామర్థ్యం ఉన్న డ్రోన్లను ప్రయోగించింది. రష్యాపై ఉక్రెయిన్ ఈ స్థాయిలో దాడులకు తెగబడటం ఇదే తొలిసారి. ఉక్రెయిన్ అటాక్‌ను రష్యాలోని ఇర్కుట్స్ గవర్నర్ కూడా ధ్రువీకరించారు. తమ మిలటరీ యూనిట్ ధ్వంసమైందని ఆయన వెల్లడించారు. ఉక్రెయిన్‌కు చెందిన రిమోట్ పైలట్ ఎయిర్‌క్రాఫ్ట్ వల్ల ఈ విధ్వంసం జరిగిందని తెలిపారు. ఒలెన్యా, బెలయాతో పాటు మరో 4 మిలటరీ ఎయిర్‌బేస్‌ల మీద అటాక్స్ జరిగాయని ఇర్కుట్స్ గవర్నర్ పేర్కొన్నారు.

### ఇదే మొదటిసారి..

ఉక్రెయిన్ దాడిలో 40కి పైగా రష్యన్ యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయని కీవ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. టీయూ-95, టీయూ-22ఎం3 బాంబర్లతో పాటు ఏ-50 యుద్ధ విమానాలు కూడా ధ్వంసమయ్యాయని వినిపిస్తోంది. రెండు దేశాల మధ్య యుద్ధం మొదలైన

- రష్యాపై మెరుపు దాడులకు దిగింది ఉక్రెయిన్.
- ఆ దేశ వైమానిక స్థావరాలే లక్ష్యంగా పెద్ద ఎత్తున డ్రోన్లతో అటాక్ చేసింది.
- తూర్పు సైబీరియా బోర్డర్‌లోని సైనిక స్థావరాలను టార్గెట్‌గా చేసుకున్న ఉక్రెయిన్..
- రష్యాపై ఉక్రెయిన్ ఈ స్థాయిలో దాడులకు తెగబడటం ఇదే తొలిసారి.
- ఉక్రెయిన్ దాడిలో 40కి పైగా రష్యన్ యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయని

## పిల్లోడి నుంచి సైకిల్ లాక్కొని

# వైఎస్సార్సీపీ సైకో చేష్టలు'

## వారు మారరంటూ లోకేశ్ ఆగ్రహం!



అమరావతి : ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో వైఎస్సార్సీపీ కార్యకర్తల పైశాచికత్వంపై మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తిరస్కరించినా వాళ్ల తీరు మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి ఇంట్లో శుభకార్యానికి వచ్చి వాళ్లు చేసిన పిచ్చి చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంట శుభకార్యానికి వచ్చిన ఆ పార్టీ కార్యకర్తలు వీరంగం సృష్టించారు. ఆ మార్గంలో వెళ్తున్న ఓ బాలుడి సైకిల్‌ను లాక్కుని దారుణంగా ప్రవర్తించారు. సైకిల్‌ను గాల్లో తిప్పి, నేలకేసి కొట్టి కాళ్లతో తొక్కుతూ పైశాచిక ఆనందం

- ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరంలో వైఎస్సార్సీపీ శ్రేణుల తీరుపై మంత్రి లోకేష్ ఆగ్రహం
- చిన్నపిల్లోడి నుంచి సైకిల్ లాక్కొని వికృత చేష్టలకు పాల్పడటంపై ధ్వజం
- ప్రజలు తిరస్కరించినా వాళ్ల తీరు మారలేదని ఆగ్రహం వ్యక్తం
- ప్రజలు బుద్ధి చెప్పినా మారని వాళ్ల ఆలోచనలను, చిన్న పిల్లవాడి చేతి నుంచి సైకిల్ లాక్కొని దాన్ని తొక్కుతూ, మిగతా..2లో

## మిస్ ఇంగ్లండ్ ఆరోపణలతో

# రాష్ట్రానికి చెడ్డపేరొచ్చింది

- సిద్దిపేట జిల్లా తీగుల్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన హరీశ్‌రావు
- అందాల పోటీలకు రూ.200 కోట్లు ఖర్చు చేశారంటూ ప్రభుత్వంపై విమర్శ
- తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన హరీశ్
- కేసీఆర్ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ఆపేస్తారా అని ప్రశ్న
- సీఎం రేవంత్ రెడ్డి దేవుడిపై ఒట్టేసి మాట తప్పారని ఆరోపణ



హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపడుతున్న కార్యక్రమాలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన తెలుగుతల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన హరీశ్‌రావు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శల వర్షం కురిపించారు.

### అందాల పోటీలతో రాష్ట్రానికి చెడ్డపేరు

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన

## తెలంగాణ రాష్ట్ర

# ఆవిర్భావ దినోత్సవం..

- సీఎం రేవంత్ రెడ్డి పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండా ఎగరేయనున్నారు.
- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ రాష్ట్ర అవతరణ వేడుకలు
- జపాన్ లోని కితక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచీ అతిథిగా రానున్నారు.
- పరేడ్ గ్రౌండ్‌లో పరేడ్‌కు సిద్ధం 09:45 గంటలకు పరేడ్ కమాండర్ పరేడ్ బాధ్యతలు




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రేపు పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండా ఎగరేయనున్నారు. ఈసారి రాష్ట్ర అవతరణ వేడుకలకు జపాన్ లోని కితక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచీ అతిథిగా రానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ రాష్ట్ర అవతరణ వేడుకలు జరపనున్నారు. ఈ వేడుకల కోసం ప్రభుత్వం జిల్లాకు ఇంచార్జీలను నియమించింది. జిల్లాల్లో ఇంచార్జీలు జెండా ఎగరవేస్తారు. పరేడ్ గ్రౌండ్ మినిట్ టు మినిట్ ప్రోగ్రామ్ షెడ్యూల్ ఇదే 09:40 గంటలకు సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో పరేడ్‌కు సిద్ధం 09:45 గంటలకు పరేడ్ కమాండర్ పరేడ్ బాధ్యతలు స్వీకరిస్తారు 09:50 గంటలకు డీజీపీ డాక్టర్ జితేందర్ చేరుకుంటారు 09:52 గంటలకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు చేరుకుంటారు. 09:55 గంటలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

## దోచుకున్న ఆస్తుల కోసమే

# బీఆర్ఎస్‌లో గొడవలు



- అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలపాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యం.
- రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ కలిసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయి.
- బీజేపీ తప్ప తెలంగాణ రాష్ట్రాన్ని ఏ పార్టీ కాపాడలేదు.

## పిల్లోడి నుంచి సైకిల్ లాక్కొని వైఎస్సార్సీపీ సైకో చేష్టలు'

దుశ్చర్యకు పాల్పడ్డారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ఆ ఘటనకు సంబంధించిన వీడియోను ఆయన షేర్ చేశారు. 'అబ్బే వాళ్లేమీ మారలేదు! మారరు కూడా! ఏ ముహూర్తాన సైకో అని పెట్టామో ఆ పేరును సార్థకం చేసుకోవడానికి నిరంతరం పని చేస్తూనే ఉంటారు' అని లోకేశ్? అన్నారు. అందుకే నాటికీ నేటికీ ఎప్పటికీ అదో సైకో పార్టీ, వాళ్లకి సైకో నాయకుడు అని అన్నారు. ప్రజలు బుద్ధి చెప్పినా మారని వాళ్ల ఆలోచనలను, చిన్న పిల్లవాడి చేతి నుంచి సైకిల్ లాక్కొని దాన్ని తొక్కుతూ, విరగ్గొడుతూ చేస్తున్న వికృత చేష్టలను సమాజం మరింతగా అర్థం చేసుకోవాలని ఈ వీడియోను పోస్ట్ చేస్తున్నాను అని లోకేశ్ పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం..

చేరుకుంటారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సీఎంకు స్వాగతం పలుకుతారు. 10:00 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు . జాతీయ గీతం ఆలాపన – పోలీసు బ్యాండ్ 10:01 గంటలకు తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపన ఎదుట పోలీస్ల కవాతు వందన సమర్పణ 0:04 గంటలకు ముఖ్యమంత్రిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు డీజీపీ వందన సమర్పణ వేదిక వద్దకు తోడ్కొని వెళతారు. 10:05 గంటలకు పరేడ్ కమాండర్ ముఖ్యమంత్రికి నివేదన 10:17 గంటలకు ముఖ్యమంత్రి ఓపెన్ టాప్ జీపులో కవాతును పరిశీలిస్తారు. మరియు పరేడ్ కమాండర్ ముఖ్యమంత్రితో పాటు వెళతారు 10:17 నుంచి 10:40 గంటల వరకు కంటింజెంట్ల ద్వారా మార్చ్ పాస్ట్ 10:40గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు.. 11:00 గంటలకు తొమ్మిది మంది ప్రముఖ వ్యక్తులు/కుటుంబ సభ్యులకు నగదు పురస్కారం ప్రదానం. 11:15 గంటలకు పోలీసు సిబ్బందికి అవార్డుల ప్రదానం: 19మందికి శౌర్య పతకం– ఇద్దరికి విశిష్ట సేవా పతకం (2 11మందికి మెరిటోరియస్ సర్వీస్ పతకం –11 ఉత్తమ దళాలకు బహుమతులు ప్రదానం. 11:20 గంటలకు % రేవంత్ రెడ్డితో అవార్డు గ్రహీతల ఫోటో 11:30 గంటలకు ముఖ్యమంత్రి వేదిక నుంచి బయలుదేరివెళతారు..

## దోచుకున్న ఆస్తుల కోసమే బీఆర్ఎస్‌లో గొడవలు

తెలంగాణలో కుటుంబ డ్రామా నడుస్తోంది..అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. అవినీతితో దోచుకున్న సొమ్ము కోసమే బీఆర్ఎస్‌లో గొడవలు జరుగుతున్నాయి. కుటుంబ డ్రామాలో మనం సూత్రధారులం, పాత్ర దారులం కావలిసిన అవసరం లేదు. తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలి..అని కిషన్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతున్నా.. అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలపాలన్నదే ప్రధాని మోడీ లక్ష్యం. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ కలిసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయి..అని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి. కాంగ్రెస్ అధిష్టానానికి డబ్బులు తెలంగాణ రాష్ట్రం నుంచే వెళ్తున్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?. ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో బీజేపీ పార్టీ పని చేస్తోంది. బీజేపీ తప్ప తెలంగాణ రాష్ట్రాన్ని ఏ పార్టీ కాపాడలేదు. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు. కాంగ్రెస్ వైఫల్యాలు, అవినీతిని ప్రజల ముందుకు తీసుకెళ్లాలి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది..అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

### ఊహించని దాడి.. ఏకంగా

## 40 యుద్ధ విమానాలు ధ్వంసం!

అనంతరం ఇంత భారీ రేంజ్‌లో ఉక్రెయిన్ దాడులకు దిగడం ఇదే ఫస్ట్ టైమ్. ఈ అటాక్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా, తాజా ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఉక్రెయిన్‌ను చర్చలకు ఆహ్వానించింది రష్యా. ఇరు దేశాల నేతలు టర్కీలోని ఇస్తాంబుల్‌లో సోమవారం సమావేశం కావాలని కోరింది. ఈ ప్రతిపాదనలకు ఉక్రెయిన్ ఓకే చెప్పింది. మంత్రి రుస్టెమ్ ఉమెరోవ్ బృందం ఈ చర్చలకు హాజరవుతుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు.

## తెలంగాణ.. ఆరు దశాబ్దాల ఆకాంక్ష!

1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యం సాధించినప్పటికీ, తెలంగాణ, మరాఠా, కన్నడ ప్రాంతాలతో కూడిన హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో కొంతకాలం స్వతంత్ర రాజ్యంగా కొనసాగింది. ఈ ప్రాంత ప్రజలు నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా 1946లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భాగస్వాములై నిజాం సర్కారుపై తిరుగుబాటు బావుటా ఎగుర వేశారు. ఇది కాలక్రమేణా భూసంస్కరణలు, సామాజిక సమానత్వం కోసం ఒక శక్తివంతమైన ఉద్యమంగా మారింది. భారత ప్రభుత్వం జరిపిన "ఆపరేషన్ పోలో" ద్వారా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ భారత యూనియన్‌లో విలీనమైంది.

పార్టీలు సభ జరపడంలో ఇప్పటికీ పాత పద్దతులేనా? సాంకేతికతను వినియోగించుకోలేరా?

### భాషా ప్రయుక్త రాష్ట్రంగా..

1955లో రాష్ట్రాల పునర్విభజన కమిషన్ (ఎస్ఆర్‌సీ) తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల కలయిక వల్ల కలిగే లాభ, నష్టాలతో కూడిన సిఫార్సులను కేంద్రానికి అందజేసింది. కానీ ఆనాడే తెలంగాణ ప్రజలు తమ సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ గుర్తింపును కోల్పోతామని భయపడి ఈ కలయికను వ్యతి రేకించారు. కానీ 1956 ఫిబ్రవరి 20న ఇరు రాష్ట్రాల నాయకులు తెలంగాణ ప్రాంతానికి రక్షణలు కల్పించే ఉద్దే శంతో "పెద్ద మనుషుల ఒప్పందం" చేసుకోవడం ద్వారా హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణ జిల్లాలు, ఆంధ్ర రాష్ట్రంతో కలిసి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ 1956 నవంబర్ 1న అవ తరించింది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఒప్పందం ప్రకారం బడ్జెట్‌లో తెలంగాణ ప్రాంతానికి ప్రాధాన్యత, నీటిపారుదల, ఉద్యోగ అవకాశాలలో సమానత్వం కల్పిస్తుందని హామీ ఇచ్చినప్పటికీ, అది ఇవ్వకపోవడంతో రాజకీయ, ఆర్థిక అసమానతలు మొదలయ్యాయి. తెలంగాణ ప్రజలు తమ ప్రాంతంలోని "నీళ్లు, నిధులు, నియామకాలు" ఆంధ్ర ప్రాంతం వారి ఆధీనంలోకి వెళ్లిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం డిమాండ్ ముందుకు తీసుకొచ్చారు.


విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలంటే.. కనీసం ఇంత బడ్జెట్ కేటాయించాల్సిందే!

### తొలి దశ తెలంగాణ ఉద్యమం..

1956 నుండి 2014 వరకు తెలంగాణ ఉద్యమం అనేక దశల్లో పోరాట రూపం మార్చుకున్నది. కానీ పోరాటాన్ని విరమించలేదు.. తెలంగాణవాదం నివురుగప్పిన నిప్పులా ఉండేది. నీటిపారుదల ప్రాజెక్టులు, పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగ నియామకాలలో తెలంగాణకు తక్కువ ప్రాధాన్యత, బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించడం పరిపాటి అయ్యింది. 1969లో ప్రజల్లో పెల్లుబికిన అసంతృప్తి "జై తెలంగాణ" ఉద్యమంగా రూపాంతరం చెందింది. 1970 దశకంలో ఉద్యమం కాస్త తగ్గుముఖం పట్టినప్పటికీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష రగులుతూనే ఉండేది. ముల్కీ (స్థానిక) నిబంధనలు పాటించకుండా అక్రమంగా వేలాది మంది సీమాంధ్రులు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడినట్టు జయభారత్ రెడ్డి కమిటీ ఇచ్చిన రిపోర్టుతో బహిర్గతం అయింది. ఈ నేపథ్యంలో వచ్చిన 610 జీవోను అమలు చేయాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా సీమాంధ్ర నాయకత్వం పట్టించుకోలేదు. తదనంతరం గిర్ గ్లాని కమిషన్ కూడా స్థానికత, ఉద్యోగాల విషయంలో రాష్ట్రపతి ఉత్తర్వులను ఎన్నిసార్లు, ఎన్ని రకాలుగా ఉల్లంఘించిందో సవివరంగా తెలిపింది. కానీ నాటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదు.

### కూల్ డ్రింక్ వల్ల జరిగే అనర్థాలు..

### మలిదశ తెలంగాణ ఉద్యమం..




ఈ నేపథ్యంలో 2001 ఏప్రిల్ 27న కె.చంద్రశేఖర్ రావు తన ఎమ్మెల్యే పదవితో పాటు టీడీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసి రాష్ట్ర సాధనే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పార్టీని స్థాపించారు. 2009లో హైదరాబాద్ ఫ్రీ జోన్ అంటూ హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల విద్యార్థి, ఉద్యోగ సంఘాల్లో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఇక స్వరాష్ట్ర సాధనే పరిష్కార మార్గమని ఉద్యమించిన తెలంగాణ సమజానికి మద్దతుగా 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ నిరహార దీక్షకు ఉపక్రమించడం, తర్వాత డిసెంబర్ 9న అప్పటి కేంద్ర హోం మంత్రి పి. చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తామని ప్రకటించారు. మరోవైపు సీమాంధ్ర ప్రాంతాల నుంచి వ్యతిరేకత ఎదురైంది. ఈ వివాదాల కారణంగా ప్రక్రియ కొంతకాలం వాయిదా పడింది.

ఉగ్రవాదంపై పోరాటం ఆగలేదు.. ఈసారి విధ్వంసమే : ప్రధాని నరేంద్రమోదీ

### రాష్ట్ర ఆవిర్భావం దిశగా..

2010లో కేంద్రం తెలంగాణ అంశంపై శ్రీకృష్ణ కమిటీని ఏర్పాటు చేసింది. ఇది కాలయాపన చేయడానికేనని తెలంగాణ వాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తూనే మరోవైపు పోరాటాన్ని కొనసాగించారు. జేఏసీ ఆధ్వర్యంలో మిలియన్ మార్చ్, సహాయ నిరాకరణ, సకల జనుల సమ్మె, సాగరహారం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం కోసం అసంఖ్యాక విద్యార్థుల ఆత్మ బలిదానాలు అందర్నీ కలిచి వేశాయి. సకల జనుల పోరాట ఫలితంగా 2013లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. 2014 ఫిబ్రవరిలో ఆంధ్రప్రదేశ్ పున ర్విభజన బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందింది. 2014 జూన్ 2న తెలంగాణ అధికారికంగా భారతదేశంలో 29వ రాష్ట్రంగా ఆవిర్భవించింది.

### పోరాటాలకు చిరునామా..

తెలంగాణ ఉద్యమానికి ప్రధాన కారణాలు.. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ అసమానతలు. 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు తర్వాత, "నీళ్ళు, నిధులు నియామకాల" కేటాయింపుల్లో తెలంగాణకు అన్యాయం, సాంస్కృతికంగా తెలంగాణ భాష, యాస, సంప్రదాయాలు, పండుగలు (బతుకమ్మ, బోనాలు) సీమాంధ్ర ఆధిపత్యంలో నిరాదరణకు గురయ్యాయనే భావన కలిగింది. ఈ అంశాలన్నీ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్షను రేకెత్తించాయి. రాజకీయ పార్టీలన్నీ జేఏసీగా ఏర్పడి రాష్ట్ర సాధనలో భాగస్వాములు కావడం, నాడు కేంద్రంలో అధికార, విపక్షాలైన కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లుకు మద్దతు ఇవ్వడం చారిత్రాత్మకం. ఆరు దశాబ్దాలుగా ప్రజల పోరాట ఫలితంగా, వందలాది మంది అమరుల త్యాగాల పునాదుల మీద తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.

## ముస్లిం ఓట్ల కోసమే ఆపరేషన్ సిందూర్?పై విమర్శలు'

మొదటి పేజి తరువాయి

'2026తో మమతా బెనర్జీ పదవీకాలం ముగుస్తుంది'

బెంగాల్? ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పదవీకాలం 2026తో ముగుస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. బెంగాల్?లో వచ్చే ఏడాది బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి చెందిన వ్యక్తులు పహల్గాం ఉగ్రదాడిలో మరణించినా నిశబ్దంగానే ఉన్నారని మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్?ను విమర్శించి, మన దేశ తల్లుల, సోదరీమణులను అపహాస్యం చేస్తుందని ఆరోపించారు. అందుకే 2026లో వచ్చే ఎన్నికల్లో ఆమెకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. "అనేక ఏళ్లుగా కమ్యూనిస్టులు బెంగాల్?ను పాలించారు. ఆ తర్వాత వచ్చిన మమత, మా, మాతి, మనుష్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చారు. కానీ ఆ తర్వాత రాష్ట్రాన్ని అక్రమ చొరబాట్లకు, నేరాలకు, దాడులకు అడ్డాగా చేశారు. మమతా బెనర్జీ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో వందలాది మంది బీజేపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారు."

**అమిత్ షా, కేంద్ర హోంమంత్రి**

**రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతోనే ముర్షీదాబాద్ అల్లర్లు**



బెంగాల్?ను అక్రమ చొరబాట్లకు, మహిళలు, హిందువులపై దాడులకు అడ్డాగా మార్చిందని అమిత్? షా దుయ్యబట్టారు. బీఎస్?ఎఫ్ కోసం అవసరమైన భూమిని టీఎంసీ ప్రభుత్వం ఇవ్వలేదని తెలిపారు. బీఎస్?ఎఫ్?కు అవసరమైన భూమిని కేటాయిస్తే అక్రమ చొరబాట్లను అడ్డుకుంటామని చెప్పారు. అక్రమ చొరబాట్ల ద్వారానే ఆ పార్టీ అధికారంలో ఉంటుందని, అందుకనే భూమిని కేటాయించడం లేదని చెప్పారు. ఇటీవల జరిగిన ముర్షీదాబాద్ అల్లర్లు రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతోనే జరిగాయని విమర్శించారు. కేంద్ర హోం శాఖ అల్లర్లను అదుపులోకి తీసుకువచ్చేందుకు బీఎస్?ఎఫ్ బలగాలను మోహరించిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు.

## మిస్ ఇంగ్లండ్ ఆరోపణలతో రాష్ట్రానికి చెడ్డపేరొచ్చింది: హరీశ్ రావు

మొదటి పేజి తరువాయి

అందాల పోటీలపై హరీశ్‌రావు మండిపడ్డారు. "అందాల పోటీల కోసం ఏకంగా రూ.200 కోట్లు ఖర్చు చేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న మిస్ ఇంగ్లండ్, ఒకరు తనతో అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించడం చూశాం. కేవలం విందులు, వినోదాల కోసమే ఈ పోటీలు నిర్వహించారు తప్ప, దీనివల్ల రాష్ట్రానికి చెడ్డపేరు రావడం మినహా మరే ప్రయోజనం లేదు" అని ఆయన అన్నారు. మూసీ ప్రక్షాళన, 'హైడ్రా' వంటి ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రభుత్వం గాలికొదిలేసిందని దుయ్యబట్టారు.

**తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై ఆగ్రహం**

ఉద్యమ సమయంలో ఎంతో స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడంపై హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇదేనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెస్తానన్న మార్పు? తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిన తల్లి విగ్రహాన్ని మార్చాల్సిన అవసరం ఏమొచ్చింది?" అని ప్రశ్నించారు. రాజీవ్ యువశక్తి పేరుతో కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే లబ్ధి చేకూర్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.



**కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తారా?**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. "కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామంటున్నారు. ఆయన ప్రవేశపెట్టిన రైతు బంధు, కల్యాణ లక్ష్మి వంటి పథకాలను రద్దు చేస్తారా? ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశారు, వాటిని తీసేస్తారా? అద్భుతమైన సచివాలయాన్ని నిర్మించారు, దాన్ని కూల్చేస్తారా? హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే, దాన్ని కూడా తొలగిస్తారా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని హరీశ్‌రావు విమర్శించారు. "దేవుడి మీద ఒట్టేసి మరీ మాట తప్పిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి" అని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## దేశంలో 3,758కి చేరిన కొవిడ్ యాక్టివ్ కేసులు..

మొదటి పేజి తరువాయి

డబ్ల్యూహెచ్‌వో ఏమందంటే?

కొవిడ్ మళ్లీ వ్యాప్తి చెందుతుండటంపై ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవల స్పందించింది. వ్యాప్తిలో ఉన్న ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8.1 సబ్ వేరియంట్లను 'పర్యవేక్షణలో ఉన్న వేరియంట్లు'గా వర్గీకరించింది. పలు దేశాల్లో విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న ఎన్‌బీ.1.8.1 వేరియంట్‌తో ఇన్ఫెక్షన్ల వ్యాప్తి, ఆస్పత్రుల్లో చేరికలు ఒకేసారి పెరుగుతున్నా.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డేటా ప్రకారం ఇతర వేరియంట్లతో పోలిస్తే ఇది తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తుందన్న సూచనలు ఏమీ లేవని మే 23న పేర్కొంది. ఇప్పటికే ఆమోదం పొందిన కొవిడ్ వ్యాక్సిన్లు ఈ వేరియంట్ లక్షణాలు, ప్రభావాన్ని కట్టడి చేయడంలో సమర్థంగా పనిచేస్తాయని భావిస్తున్నట్లు తెలిపింది.

**ఆపరేషన్ సిందూర్‌పై 'వ్యాసరచన' పోటీ.. ప్రైజ్ మనీ ఎంతంటే!**

**ఇన్ఫెక్షన్ తీవ్రత తక్కువే.. అప్రమత్తంగా ఉండాలి: ఐసీఎంఆర్**



మరోవైపు, ఐసీఎంఆర్ వెల్లడించిన సమాచారం ప్రకారం.. దేశంలోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాల్లో జీనోమ్ సీక్వెన్సింగ్ నమూనాల ద్వారా ఈ కొత్త వేరియంట్లు ఒమిక్రాన్ జాతికి చెందిన ఉప రకాలుగా తేలింది. 2022లో ప్రపంచ వ్యాప్తంగా కొవిడ్ శరవేగంగా విస్తరించడానికి ఒమిక్రాన్ కారణమన్న విషయం తెలిసిందే. అయితే, ఎల్ఎఫ్.1, ఎక్స్ఎఫ్‌జీ, జేఎన్. 1, ఎన్‌బీ. 1.8.1 వంటి వేరియంట్లను మన దేశంలో గుర్తించగా.. వీటిలో మొదటి మూడు వేరియెంట్లే ప్రబలంగా ఉన్నట్లు ఐసీఎంఆర్ చీఫ్ రాజీవ్ బహల్ ఇటీవల తెలిపారు. కొవిడ్ కేసుల పెరుగుదలపై ఇటీవల రాజీవ్ బెహల్ 'పీటీఐ'వార్తా సంస్థతో మాట్లాడుతూ.. తొలుత దక్షిణ భారతదేశం నుంచి నమోదైన కేసులు.. ఆ తర్వాత పశ్చిమం నుంచి, ఇప్పుడేమో ఉత్తర భారతం నుంచి వస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులన్నింటినీ ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ ద్వారా మోనిటరింగ్ చేస్తున్నామన్నారు. ప్రస్తుతానికి ఈ ఇన్‌ఫెక్షన్ల తీవ్రత తక్కువగా ఉందన్న ఆయన.. ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. "ఎప్పుడైనా ఇన్ఫెక్షన్లు పెరిగితే.. మూడు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. వైరస్ వ్యాప్తి ఎంత మేరకు ఉంది అనేది మొదట చూడాలి. గతంలో కొవిడ్ 19 వచ్చినప్పుడు కేసులు రెండు రోజుల్లోనే రెట్టింపు కావడం మనం చూశాం. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇక రెండోది, కొత్త వేరియంట్లు రోగనిరోధక శక్తిపై ఏమేరకు ప్రభావం చూపుతున్నాయనేది చూడాలి. మూడోది, వైరస్ తీవ్రత ఎంతో చూడాలి. గతంతో పోలిస్తే.. ఈ వేరియంట్‌లో అంత తీవ్రత కనబడటంలేదు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదుగానీ, అప్రమత్తంగా, సర్వసన్నద్ధతతో ఉండాలి" అని సూచించారు.

## ఆ పార్టీ సైకోలకు బుద్ధి మాత్రం రాలేదని

మొదటి పేజి తరువాయి

సర్వేపల్లి ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభివృద్ధే లక్ష్యంగా ఆరు సూత్రాల గురించి చెప్తుంటే.. వైసీపీ మాత్రం క్రిమినల్ ఐడియాలజీని ఆవిష్కరిస్తోందని మండిపడ్డారు. ఏపీ ప్రజలు సైకిల్‌తో కొట్టి 11 స్థానాలకే పరిమితం చేసినా ఆ పార్టీ సైకోలకు బుద్ధి మాత్రం రాలేదని తీవ్రంగా స్పందించారు. వైసీపీ నేతలు, బ్లూ మీడియా ఆంధ్రప్రదేశ్ నాశనాన్ని కోరుకుంటున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి ధ్వజమెత్తారు.

**కడుపుమంట..!**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ..'కడప వేదికగా మహానాడు సూపర్ సక్సెస్‌ను వైసీపీ, ఆ పార్టీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. విద్యా శాఖ మంత్రిగా లోకేశ్ చేపట్టిన సంస్కరణలు చూసి ఓర్వలేని స్థితికి ఆ పార్టీ చేరింది. ప్రతిపక్షంలో రాజీలేని పోరాటం, అధికారం చేపట్టాక రాష్ట్ర అభివృద్ధి కోసం మా యువ నాయకుడు పడుతున్న తపన చూసి జగన్ రెడ్డి ఆయన మాజీ మంత్రులు కడుపుమంటతో రగలిపోతున్నారు. మహానాడులో రాష్ట్ర భవిష్యత్ కోసం లోకేశ్ బాబు ఆరు సూత్రాలను ప్రతిపాదిస్తే.. వైసీపీ మాత్రం తమ డీఎన్ఏలోని క్రిమినల్ ఐడియాలజీని ఆవిష్కరించింది. వైసీపీ ఆవిష్కరించిన ఆ నాలుగు అంశాలేంటో ఏపీ ప్రజలు తెలియాలి.



**సైకో చేష్టలు..**

ఇబ్రహీంపట్నంలో మాజీ మంత్రి జోగి రమేశ్ కుమారుడి వివాహ రిసెప్షన్ వేదిక వద్ద వైసీపీ శ్రేణుల ఆగడాలు శ్రుతిమించాయి. ఓ చిన్నారి వేసుకెళ్తున్న సైకిల్‌ను లాక్కుని గాల్లోకి ఎగరేశారు. ఆ చిన్నారి తన సైకిల్ ఇవ్వమని ఏడుస్తూ వేడుకుంటున్నా కాళ్లతో తొక్కి పైశాచిక ఆనందం పొందారు. తెనాలిలో రౌడీ షీటర్లు, గంజాయి బ్యాచ్ సభ్యులైన ముగ్గురికి పోలీస్ ట్రీట్మెంట్ ఇస్తే వాళ్లను జగన్ రెడ్డి పరామర్శిస్తాడట. ఆ ముగ్గురి క్రిమినల్ హిస్టరీ చూస్తే ఒక్కొక్కరిపై 9 కేసులు ఉన్నాయి. తిరుమల క్యూలైన్‌లో కాకినాడకు చెందిన వైసీపీ నేత అచ్చారావు.. టీటీడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశాడు. ఆ నినాదాలను వైసీపీ పేటీఎం బ్యాచ్ సోషల్ మీడియాలో వైరల్ చేసింది. తీరా చూస్తే అతని వైసీపీ నాయకుడని, ఉద్దేశ్వపూర్వకంగానే నినాదాలు చేసినట్లు తేలింది.

**పరీక్షలనీ వదలరా..!**

ఇక పదో తరగతి పరీక్షా పత్రాల రీవాల్యూయేషన్ అంశాన్నీ వైసీపీ రాద్ధాంతం చేస్తోంది. 2022లో రీవాల్యుయేషన్ కోసం 41,694 దరఖాస్తులు వస్తే 8,235 స్క్రిప్టులకు(20 శాతం) సంబంధించి మార్కుల్లో మార్పులొచ్చాయి. 2023లో 61,887 దరఖాస్తులు వస్తే 10,987 స్క్రిప్టుల(18 శాతం) మార్కుల్లో మార్పులు గుర్తించారు. అలాగే 2025లో 66,363 దరఖాస్తులు వస్తే 11,175 స్క్రిప్టుల(18 శాతం) మార్కుల్లో మార్పులొచ్చాయి. ఈ ఏడాది మొత్తం మూల్యాంఖనం జరిగిన స్క్రిప్టుల్లో వ్యత్యాసం గమనిస్తే కేవలం 0.006 శాతం మాత్రమే. కానీ, వైసీపీ మాత్రం లక్షలాది మంది విద్యార్థుల మనస్సుల్లో అనుమానాలు రేకెత్తించేలా వ్యవహరిస్తోంది. బ్లూ మీడియాతో వైసీపీ పేటీఎం బ్యాచ్ ఈ రాష్ట్రం నాశనమైపోవాలని కోరుకుంటోంది.

**ఏ వ్యవస్థా బాగుండకూడదా?**

ఏపీలో ఏ వ్యవస్థా బాగుండకూడదని వారంతా ఆశపడుతున్నారు. ప్రజలు అన్యాయానికి గురైపోవాలని, రాష్ట్రం అధోగతి పాలవ్వాలని, వైసీపీ అధికారంలోకి రావాలనే లక్ష్యాలతో బ్లూ మీడియా పత్రికలో వార్తలుంటున్నాయి. ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలు ఒక రాజకీయ పార్టీకి, ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి వస్తుండటం చాలా దురదృష్టకరం. ప్రజలు వైసీపీ అరాచకాలను గమనించే ఏడాది క్రితం సైకిల్‌తో కొట్టి 11 సీట్లకు పరిమితం చేశారు. ప్రజలు ఛీకొట్టినా ఇంకా బుద్ధి రాదా?. అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేసిన స్కాములన్నీ ఒక్కొక్కటిగా బయటపడుతున్నా సిగ్గు లేదా?. వైసీపీ హయాంలో చేసిన పాపాలు ఒకటా..రెండా. భగవంతుడు అన్నీ చూస్తున్నాడు. అనుభవించక తప్పదని' అన్నారు.

### వరదల్లో చిక్కుకున్న తెలుగువారి
### తరలింపునకు ఏపీ ప్రభుత్వం చర్యలు
### కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్
### నాయుడు ఆధ్వర్యంలో సహాయక చర్యలు
### విజయనగరం తహసీల్దార్ కూర్మనాథరావు
### కుటుంబం లాచుంగ్‌లో
### చిక్కుకుపోయిన వైనం

## సిక్కింలో భారీ వర్షాలు, వరదలు

సిక్కింలో భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగిపడటంతో లాచుంగ్ తదితర ప్రాంతాల్లో చిక్కుకుపోయిన తెలుగు కుటుంబాలను సురక్షితంగా స్వస్థలాలకు తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేగంగా స్పందించింది. ఈ మేరకు తక్షణ చర్యలు చేపట్టినట్లు నేడు ఓ ప్రకటనలో వెల్లడించింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నేతృత్వంలో, వారిని సత్వరమే తరలించడానికి ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ రెసిడెంట్ కమిషనర్ కార్యాలయం తెలిపింది. బాధితుల్లో విజయనగరం తహసీల్దార్ కూర్మనాథరావు కూడా ఉన్నారు. ఆయన తన కుటుంబంతో సహా గత మూడు రోజులుగా లాచుంగ్‌లో చిక్కుకుపోయారు. ఆయన కుటుంబ సభ్యులు ఎం. ఉమ (38), దీక్షిత (15), జయాంశ్ నారాయణ (6) ఉన్నట్లు సమాచారం. వారి భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రెసిడెంట్ కమిషనర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యదర్శి రవిచంద్ర ఆదేశాల మేరకు, ఏపీ భవన్ బృందం స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. మంగన్ జిల్లా కలెక్టర్ అనంత్, ఎస్పీ చుంగ్తాన్ అరుణ్ టాటల్ తో పాటు సిక్కిం డీజీపీ శ్రీధరరావు కూడా ఈ సహాయక చర్యల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం కొండచరియలు విరిగిపడటంతో ప్రభావిత ప్రాంతాలకు వెళ్లే రహదారులు పూర్తిగా మూసుకుపోయాయి. అయితే, సోమవారానికల్లా పునరుద్ధరణ పనులు పూర్తవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. చిక్కుకున్న వారందరూ సురక్షితంగా ఉన్నారని, వారిని క్షేమంగా ఇళ్లకు చేర్చేందుకు ఏపీ భవన్ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటోందని అధికారులు వెల్లడించారు. నైరుతి రుతుపవనాల ప్రభావంతో మే 29 నుంచి ఈశాన్య రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా సంభవించిన కొండచరియలు, వరదలు, ఆకస్మిక వరదలు, పిడుగుపాటు ఘటనల్లో ఇప్పటివరకు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన దాదాపు 1,500 మంది పర్యాటకులు సిక్కింలో చిక్కుకుపోయినట్లు అధికారులు తెలిపారు. వీరిలో 115 మంది లాచెన్‌లో, 1,350 మంది లాచుంగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, సిక్కింలోని మంగన్ జిల్లాలో 11 మంది పర్యాటకులతో ప్రయాణిస్తున్న ఓ వాహనం అదుపుతప్పి తీస్తా నదిలో పడిపోయింది. ఈ దురదృష్టకర ఘటనలో ఒకరు మరణించగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ఎనిమిది మంది ఆచూకీ గల్లంతైంది. వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# సంపాదకీయం

## దేశవ్యాప్త జనాభా లెక్కల

## సేకరణలో కులగణనను చేర్చేనా..?

భారతదేశం బ్రిటిష్ వారి ఆధీనంలో ఉన్నప్పుడు 1931లో జనాభా లెక్కలతో పాటు కులాల వారీగా లెక్కలు తీశారు. 94 సంవత్సరాల అనంతరం మొదటి సారిగా భారత ప్రభుత్వం ఈసారి జనాభా లెక్కలతో పాటు కులగణను కూడా చేపడుతామని ప్రకటించింది. ఈ కులగణన "సమాజం ఆర్థికంగా, సామాజికంగా బలంగా మారుతుందని, దేశ ప్రగతికి ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగటానికి ఉపయోగపడుతుందని " కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. జనాభా గణన ఎప్పుడు జరుగుతుందనేది ఇంకా వివరాలు రాలేదు. 2021 లో జరగాల్సిన జనాభా లెక్కల సేకరణ ఇంకా జరగలేదు. ఈ లెక్కల్లో జరగబోయేది ఏమిటి..? వెనుక బడిన సమూహాలు పెరుగుతయా? విభజన మరింత పెరుగుతుందా ? బీహార్‌లో కులగణల లోచేపట్టగా, అక్కడి అట్టడుగు వర్గాలలో గతంలో ఉన్నవారికంటే ఎక్కువ ఉన్నట్లు లెక్కలు తేలితే ప్రభుత్వం వారి రిజర్వేషన్ కోటాను పెంచవచ్చు. 2024 జాతీయ ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలలో పెరుగుతున్న అసంతృప్తి ప్రతిపక్ష పార్టీలకు ఉత్తేజిత పరిచింది. కులాల ప్రస్తావన లేకుండా ఎన్నికల్లో పాల్గొన్న పార్టీలకు పార్లమెంట్ సభ్యుల సంఖ్య తగ్గిపోవడానికి ఇదొక కారణమైపోయింది. మైనారిటీలో పడిపోయారు. 2023లో చాలా రాష్ట్రాల్లో కుల సర్వేలు నిర్వహించారు. గతంలో కంటే అణగారిన కులాలలో చాలా ఎక్కువ మంది ఉన్నారని తేలింది. 2011 లో రాస్త్రం లో ఒక కుబీల సర్వే జరిగింది. దాని పూర్తి ఫలితాలను బహిరంగ పరచలేదు. 2014 అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఒక రోజు సర్వే పేరిట రాష్ట్రమంతటా సెలవుదినంగా ప్రకటించి, అందర్నీ ఇళ్లలోనే ఉండాలనే నిబంధన విధించి, ప్రభుత్వ ఉద్యోగులతోనే సమగ్ర సర్వే ఒకటి నిర్వహించింది. కానీ దాని ఫలితాన్ని బహిర్గత పరచలేదు. ఆ డాటాను దేనికి వాడుకున్నారో కూడా చెప్పలేదు. 2014 అనంతరం తెలంగాణలో మరో మూడు సర్వే లు జరిగాయి. అన్నీ సమగ్ర అన్నారు. నిజానికి అన్ని అసమగ్రమే. గణాంకాలు ఒకదానితో మరొకటి సరిపోలక వివాదాస్పదమైంది. ఇంటి పన్ను, కరెంటు బిల్లు, వాటర్ బిల్లు కచ్చితంగా అన్నీ ఇళ్ళలో వసూలు చేసే ప్రభుత్వాలు కులగణను ఆ స్థాయిలో ఎందుకు చేయలేకపోతుంది ? 12 ఏళ్లలో కొత్త రేషన్ కార్డు ఇవ్వలేకపోయారు. గతంలో ఇలాంటి సర్వే లు ప్రభుత్వ ఉద్యోగులు చేసేవారు. ఇప్పుడు అంతా ఔట్ సోర్సింగే ఒక ప్రధాన కాంట్రాక్టర్ అతని క్రింద మరో సబ్ కాంట్రాక్టర్ వారి కింద ఎలాంటి యోగ్యత లేని పేరుకూడా సరిగ్గా రాయలేని ఏమ్యూనిరేటర్ల. సర్వేలో చాంతడంత కలెక్ట్ చేసే అంశాలు ఐదు పదుల అంశాలు పేరుకి కులగణన. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే. ఎమ్యూనరేటర్లు వాటిని పలకలేక, అడగలేక నాలుగు, అయిదు ప్రశ్నలతో ముగించేవారు. కొన్ని చోట్ల ఆస్తుల వివరాలు అడుగుతున్నారని జవాబు ఇవ్వలేక ఇంటి వాళ్ళు వచ్చిన వారిని తిప్పి పంపారు. ఇక ఎమ్యూనరేటర్లు ప్రతి ఇంటికి తిరగకుండా అక్కడక్కడ పని చేసుకుని వెళ్లిపోయేవారు. అందుకే ఏ సర్వే కూడా అధికారికం కాలేకపోయాయి. కులం అంటే ఎన్నికల ప్రచార అస్త్రం కాకూడదు. ఎటువంటి పక్షపాతం లేకుండా ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బాధ్యతగా చెయ్యాల్సిన సర్వే ఇది. భారతదేశంలో కుల వ్యవస్థ హిందూ గ్రంధాలలో మూలాలను కలిగి ఉంది. చారిత్రకంగా జనాభాలో సోపానక్రమంలో క్రమబద్ధీకరించబడింది. ఇది ప్రజల వృత్తులను నిర్వచించింది. వారు ఎక్కడ నివసించాలి, జన్మించిన కుటుంబ పరంగా ఎవరిని వివాహం చేసుకోవాలి, ఉమ్మడి ప్రదేశాల్లో ఏ బావిలో నీరు తాగాలి, వందల ఏళ్లుగా కోట్లాదిమంది కి ఈ కుల వ్యవస్థ జీవితాన్ని నిర్దేశిస్తుంది. విద్య నుండి ఉద్యోగావకాశాల వరకు. గ్రామాల నుండి పట్టణాల వరకు, అక్కడి నుంచి విదేశాల వరకు. అంటరానితనం దేశమంతా విస్తరించి ఉంది. 1947 స్వాతంత్రానంతరం అంటరాని తనాన్ని, కులవివక్షను రద్దుచేసి, అలా పాటించినవారిపై, క్రిమినల్ కేసులు నమోదు చేసే కఠినమైన చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చింది. 'జనాభా లెక్కల్లో కులగణనను లెక్కించకుండా నిలిపివేయాలనే నిర్ణయం కూడా, ఈ కులవివక్షను అంతం చేసే ' లక్ష్యం తోనే జరిగింది. ఉద్యోగాలలో 50 శాతం అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం కూడా ఇందులో భాగమే. కుల వివక్ష మొదలై శతాబ్దాలు గడుస్తున్నా.. ఎందరో సంస్కర్తలు ఈ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన, ఈ కుల జాడ్యాన్ని తగ్గించలేకపోయారు. ఇప్పుడు ఆధునిక జీవనంలో ఇంకా వెర్రి తలలు వేస్తున్నది. కులం పేరుతో కుల సంఘాలు గ్రామాలలో, బస్తిలలో పనిచేసే స్థలాల్లో, ఒక చోట ఏమిటి ప్రతి చోట ఈ కుల సంఘాలు వెలిసి.. వర్గాల మధ్య అడ్డుగోడలు పెంచుతున్నాయి. ప్రపంచంలోని 190 పైగా దేశాలలో ఈ కుల వ్యవస్థ లేదు. అయితే భారతీయులు వెళ్ళిన చోటల్లా అక్కడ కుల సమూహాలు ఏర్పడుతున్నాయి. అది క్రైస్తవులను, ముస్లింలను, బుద్ధులను, జైనులను ఎవరిని వదలలేదు. ఇలాంటి సమయాల్లో కులగణన కులాన్ని నిర్మూలించటానికి, ఆ కులాల్లో వారికి సదుపాయాలు పెంచి ఓటు బ్యాంక్ పెంచుకోవటానికా ? ఎవరు ఎలా ఉపయోగించుకున్నా, ఈ సర్వే ఖచ్చితమైన కులాల సంఖ్యను తేల్చగలిగితే విజయం

# చీకటి వెలుగులు



ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఆలయాలు ఉన్నాయి. ఎన్నో మతాలు ఉన్నాయి. ఎన్నో ఆరాధనా పద్ధతులు ఉన్నాయి. ఆలయాల తొలి ఆనవాళ్లు క్రీస్తుపూర్వం పన్నెండువేల ఏళ్లనాటివి. దాదాపు అన్ని మతాలూ దైవభక్తిని ప్రబోధించేవే! జ్ఞానమార్గాన్ని బోధించిన మతాలు లేకపోలేదు గాని, జనాలను భక్తిపారవశ్యం ఆకట్టుకున్నంతగా జ్ఞానం ఆకట్టుకున్న దాఖలాలు తక్కువ. భాషలు పుట్టి, లిపులు ఏర్పడి, సమాచారాన్ని శిలల మీద, మట్టి పలకల మీద, లోహపు రేకుల మీద, ఆకుల మీద నిక్షిప్తం చేయడం మొదలుపెట్టిన తర్వాత గాని ప్రపంచంలో జ్ఞానవ్యాప్తి మొదలు కాలేదు. మనుషులకు అక్షరజ్ఞానం అబ్బిన తర్వాత తమకు తెలిసిన సమాచారాన్ని తమకు దొరికిన సాధనాలను ఉపయోగించుకుంటూ లిఖితపూర్వకంగా నిక్షిప్తం చేయడం మొదలుపెట్టారు. చరిత్రలో తొలినాటి రచనల ఆనవాళ్లు క్రీస్తుపూర్వం నాలుగో సహస్రాబ్ది నాటివి.మానవాళి జ్ఞానయానానికి అవి తొలి మైలురాళ్లు. భక్తిపారవశ్యం ఒకవైపు, జ్ఞానయానం మరోవైపు మానవాళి మనుగడను ఆది నుంచి నిర్దేశిస్తూనే ఉన్నాయి. సామాజిక, తాత్త్విక, శాస్త్ర, సాంకేతిక పురోగతికి ఎందరో జ్ఞానులు బాటలు వేశారు. లోకమంతటా తమ జ్ఞానకాంతులను ప్రసరించారు. వినువీథిలో ఒకవైపు సూర్యుడు సహా అసంఖ్యాక నక్షత్రాలు నిరంతరం వెలుగులను వెదజల్లుతున్నా, మరోవైపు చీకటి నిండిన కృష్ణబిలాలు కూడా ఉన్నాయి. అలాగే ఈ లోకంలో ఒకవైపు జ్ఞానులు ప్రసరించిన జ్ఞానకాంతులు ఉన్నా, మరోవైపు మౌఢ్యాంధకారం కూడా అంతే గాఢంగా ఉంది. మానవాళిలో మౌఢ్య నిర్మూలనమనేది ఇప్పటికీ నెరవేరని కలగానే మిగిలింది. 'మతములన్నియు మాసిపోవును/ జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును' అని గురజాడ ఆకాంక్షించారు. ఇప్పటి పరిస్థితులను గమనిస్తే, ఆయన ఆకాంక్ష నెరవేరడానికి ఇంకెన్ని యుగాలు పడుతుందో చెప్పడం కష్టం. ఆరాధించే వాటికి ఆలయాలను నిర్మించుకోవడం అనాది సంస్కృతి. దేవాలయాలను, ప్రార్థనాలయాలను నిర్మించుకున్న మనుషులు అక్కడితో ఆగిపోలేదు. ఆరాధ్య నటీనటులకు, నాయకులకు సైతం ఆలయాలను నిర్మించే స్థాయికి పరిణామం చెందారు. ప్రపంచంలో మౌఢ్యం శ్రుతిమించి మితిమీరిన కాలాల్లో సమాజాన్ని సంస్కరించడానికి ఎందరో సంస్కర్తలు ప్రయత్నించారు. జ్ఞానకాంతులతోనే మౌఢ్యాంధకారం పటాపంచ లవుతుందని గ్రహించి, జ్ఞానవ్యాప్తికి కృషి చేశారు. ఒక తరం నుంచి మరో తరానికి జ్ఞానసంపదను అందించడానికి గ్రంథాలయాలను నెలకొల్పారు. ప్రపంచంలోని తొలి గ్రంథాలయం క్రీస్తుపూర్వం మూడో సహస్రాబ్దిలో ఏర్పడింది. ఇప్పటి సిరియాలోని టెల్ మార్దిక్ గ్రామంలో ఉందది. 'ది రాయల్ లైబ్రరీ ఆఫ్ ఎబ్లా' అనే ఈ గ్రంథాలయం తొలి జ్ఞాననిధి. ఇందులో ఇరవైవేల మట్టిపలకలపై ఉన్న రాతలు చెక్కుచెదరకుండా ఉన్నాయి. ఇది ద్విభాషా గ్రంథాలయం కావడం ఇంకో విశేషం. సుమేరియన్, ఎబ్లాయెట్ భాషలలో చిత్రలిపిలో రాసిన రాతలు ఆనాటి సామాజిక, వాణిజ్య, విద్యాపరమైన పరిస్థితులకు సాక్షీభూతంగా నిలిచి ఉన్నాయి. ఈ మట్టిపలకల్లో కొన్ని ఇప్పుడు సిరియాలోని డెమాస్కస్, అలెప్పో తదితర నగరాల్లోని మ్యూజియంలలో ఉన్నాయి. ప్రాచీనకాలంలో మన ఉపఖండ భూభాగంలోనూ నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాల్లో గ్రంథాలయాలు ఉండేవి. ఇప్పుడు వాటి శిథిలావశేషాలు తప్ప ఆనాటి జ్ఞానసంపద ఏదీ మిగిలి లేదు. పురాతన గ్రంథాలయాలు ఏర్పడిన కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా మూఢాచారాలు కూడా విస్తృతంగా ఉండేవి. ఆ తర్వాత కాలంలో చాలా మార్పులు జరిగాయి. జాన్ గూటెన్‌బర్గ్ రూపొందించిన ముద్రణ యంత్రం పుస్తకాల రూపురేఖలను మార్చేసింది. ఆధునిక పుస్తకాలకు అంకురారోపణ చేసింది. పారిశ్రామిక విప్లవ కాలంలో పుస్తకాల ముద్రణ పెరగడం మొదలైంది. వలస పాలనలు మొదలవడంతో ప్రజలకు బహుభాషా పరిచయం ఏర్పడి, సమాచార ఆదాన ప్రదానాలు ఊపందుకున్నాయి. బ్రిటిష్ హయాంలో మన దేశంలో నాటి కలకత్తా నగరంలో 'ఏషియాటిక్ సొసైటీ లైబ్రరీ' పేరుతో తొలి ఆధునిక గ్రంథాలయం 1781లో ఏర్పడింది. అప్పటికి సతీసహగమన దురాచారంపై ఇంకా నిషేధం విధించలేదు. మన తెలుగునేల మీద 1886లో తొలి ఆధునిక గ్రంథా లయాన్ని విశాఖపట్నంలో మంతిన సూర్యనారాయణమూర్తి నెలకొల్పారు. అప్పటికి కన్యాశుల్కం దురాచారం తీవ్రంగా ఉండేది. స్వాతంత్ర్యోద్యమ కాలంలోనే అయ్యంకి వెంకటరమణయ్య నేతృత్వంలో గ్రంథాలయోద్యమం కూడా మొదలైంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక అనేక మార్పులు జరిగాయి. ఎంతో అభివృద్ధి జరిగింది. ప్రజల్లో అక్షరాస్యత పెరిగింది. పత్రికలు, అధునాతన ప్రసార మాధ్యమాలు విస్తృతంగా అందుబాటులోకి వచ్చాయి. అయినా, జనాల్లో మౌఢ్యం పూర్తిగా అంతరించలేదు. ఇప్పటికీ మన దేశంలో గ్రంథాలయాల కంటే దేవాలయాలు, ప్రార్థనాలయాలే ఎక్కువ. వైజ్ఞానికాభివృద్ధి ఫలితంగా అందివచ్చిన సాంకేతికత సాధనాలను కూడా వ్యర్థవినోదానికి వినియోగించుకోవడంలో మన జనాలు అపార ప్రజ్ఞాధురీణులు. మౌఢ్య ప్రాబల్యం ఎంతగా పెరుగుతున్నా, జ్ఞానారాధకులు అంతరించిపోలేదు. అందుకు నిదర్శనమే కేరళలోని కాసర్‌గోడ్ జిల్లా కంబళూరులో వెలసిన పుస్తకాలయం. పుస్తకమే ఇందులోని దేవత. పుస్తకాలే ప్రసాదం. 'జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును' అనే ఆకాంక్షను వెలిగించడానికి ఇదొక ఆశాదీపం.

# ఇది స్టేట్ ఫ్యాక్షనిజం కాదా?



ప్రభుత్వ యంత్రాంగంలో ముఠా తత్వాన్ని ప్రవేశపెడితే ఎలా ఉంటుంది? అచ్చంగా నేటి ఆంధ్రప్రదేశ్ పరిపాలన మాదిరిగా ఉంటుంది. కక్షలూ, కార్పణ్యాలూ, ప్రత్యర్థుల వేటలే ప్రధానాంశాలుగా సర్కారు ఎజెండాను ఆక్రమించాయి. ప్రజా శ్రేయస్సు గురించి మాట్లాడడం కూడా ఇప్పుడు అప్రకటిత నిషేధిత జాబితాలో చేరిపోయినట్టుంది. ఏలినవారిచ్చిన హామీల అమలు గురించి ప్రశ్నించడం కూడా నేరమైపోతున్నది. కేసుల బెత్తం కళ్లెర్రజేస్తున్నది. జైళ్లు నోళ్లు తెరుస్తున్నాయి. వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళి, నందిగం సురేశ్, సుధారాణి, కృష్ణవేణి, రవీందర్‌రెడ్డి... ఇలా ఎంతమంది గొంతుకలపైకి ఫ్యాక్షన్ సర్కార్ పంజా విసిరిందో చూస్తూనే ఉన్నాము. అస్మదీయ బూతు జాగిలాలు మాత్రం ఎంతయినా పెట్రేగిపోయే వెసులు బాటును కల్పించారు. మొక్కుబడిగా ఒక్క పచ్చి బూతు జాగి లాన్ని అత్తారింటికి పంపినట్టు ఓ నాలుగు రోజులు లోపలికి పంపించి, సగౌరవంగా విడిచిపెట్టేశారు. ఈ బూతుశ్రీ కంటే కరుడుగట్టిన తీవ్రవాదులా... వంశీ, పోసాని, నందిగం వగైరాలు? కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కాకముందే చంద్రబాబు అరెస్టుకు ప్రతీకారం తీర్చుకోవాలన్న దుగ్ధ ప్రభుత్వ యంత్రాంగంలో కనిపిస్తున్నది. యెల్లో మీడియాలో జ్వలిస్తు న్నది. అందుకు అవకాశమున్నదా అనే మీమాంస అవసరం లేదు. తాము కోరుకున్నట్టుగా కేసులు రాసుకోవడానికి గత ప్రభుత్వం అమలుచేసిన మద్యం పాలసీని ఎంచుకున్నారు. నిజానికి జగన్ ప్రభుత్వ పాజిటివ్ అంశాల్లో మద్యం పాలసీ కూడా ఒకటి. ఒక పాజిటివ్ అంశాన్ని నెగెటివ్ కోణంలో చూపెట్టడానికి రోజుకో సారా మజిలీ కథను, పూటకో పుక్కిటి పురాణాన్ని ప్రభుత్వ యంత్రాంగం వండి వార్చడం, యెల్లో మీడియా వడ్డించడం ఒక దైనందిన దైవకార్యంగా చేపట్టినట్టు కనిపిస్తున్నది. తాజాగా రిమాండ్ రిపోర్టుల పేరుతో వెలువ రిస్తున్న ఫిక్షన్ సాహిత్యంతో కొంతమందినైనా గందరగోళానికి గురి చేయాలనే ఉద్దేశం కనిపిస్తున్నది. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేసిన మద్యం విధా నంలో గందరగోళానికి గురి కావలసినంత సంక్లిష్టత ఏమీ లేదు. సామాన్యుడికి కూడా అర్థమయ్యే సులభమైన విధానం అది. మద్యం మహమ్మారి విష ప్రవాహానికి సంసారాలు ఛిద్రమవు తున్నాయనే మహిళల ఆక్రందనను 'పాదయాత్ర' సందర్భంగా జగన్ గమనించారు. దీనికి ముగింపు పలకడం కోసం మద్య నిషేధం విధించాలనే ఆలోచన చేశారు. అయితే గత అనుభవాల దృష్ట్యా ఎకాయెకిన నిషేధించడం సాధ్యమయ్యే పని కాదని, ఆచరణాత్మక పద్ధతిలో దశలవారీ నిషేధాన్ని ఎంచుకున్నారు. మద్యం షాపుల సంఖ్యను తగ్గించారు. లాభాపేక్షతో దొంగ చాటు అమ్మకాలు, కల్తీ వంటివి జరగకుండా ప్రైవేట్ వ్యాపా రాన్ని తొలగించి ప్రభుత్వ పరిధిలోకి అమ్మకాలను తీసు కొచ్చారు. ఫలితంగా 43 వేల బెల్ట్‌షాపులను విజయవంతంగా మూసివేయడం సాధ్యపడింది. విచ్చలవిడిగా మద్యం తయారీని నిరుత్సాహపరచడానికి ఒక్క డిస్టిలరీకి కూడా కొత్తగా అనుమతి నీయలేదు. మద్యం దుకాణాల సంఖ్యను కూడా గణనీయంగా పది శాతం కంటే ఎక్కువగానే తగ్గించారు. వాటికి అనుబంధంగా ఉండే పర్మిట్ రూములూ మూతపడ్డాయి. దుకాణంలో అమ్మ కాలు జరిగే సమయాన్ని తగ్గించి, రాత్రి 9 గంటలకే మూసే శారు. టీడీపీ హయాంలో అనధికారికంగా 24 గంటలూ మద్యం అమ్మకాలు సాగేవి. వ్యాపారులంతా టీడీపీ అనుయాయులే కనుక, పైదాకా మామూళ్లు ఇచ్చేవారే కనుక ఈ వేళల నియంత్రణ సాధ్యం కాలేదు. జగన్ ప్రభుత్వ చర్యల పర్యవసానంగా మద్యం విక్రయాలు గణనీయంగా పడిపోయాయి. చంద్రబాబు సర్కార్ చివరి సంవత్సరంలో (2018%-%2019) ఐఎమ్ఎఫ్ఎల్, బీర్లు కలిపి 6 కోట్ల 61 లక్షల కేసుల అమ్మకాలు జరిగితే, జగన్ ప్రభుత్వ చివరి సంవత్సరానికి (2023%-%24) 4 కోట్ల 44 లక్షలకు పడిపోయింది. అంటే అమ్మకాల్లో మూడో వంతు తగ్గింది. దశలవారీ మద్య నిషేధం అనే జగన్ సర్కార్ పెట్టుకున్న ఒక లక్ష్యంలో దీన్నొక పెద్ద ముందడుగుగా పరిగణించాలి. వినియోగం ఇంత తగ్గినా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తగ్గలేదు. పైపెచ్చు గణనీయంగా పెరిగింది. మద్యాన్ని తయారు చేసే డిస్టిలరీలకు కొత్తగా ఒక్క అనుమతిని కూడా జగన్ ప్రభుత్వం ఇవ్వలేదు. అధిక లాభాలకోసం విచ్చలవిడిగా అమ్మకాలు సాగించే ప్రైవేట్ వ్యక్తులను ఈ వ్యాపారం నుంచి తప్పించారు. మొత్తం విధానం ఇంత పారదర్శకంగా ఉన్న ప్పుడు స్కామ్ ఎక్కడ జరిగే అవకాశముందన్న ప్రశ్నల జోలికి కూటమి సర్కార్ గానీ, దర్యాప్తు చేస్తున్న సిట్ బృందం కానీ వెళ్లదలచుకోలేదు. జగన్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబును అరెస్టు చేశారు కనుక, ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవలసిందే, కేసులు నడపాల్సిందే అన్నట్టుగా వారి వైఖరి కనబడుతున్నది. మద్యం అమ్మకాల్లో జగన్ ప్రభుత్వం 3 వేల కోట్ల స్కామ్‌కు పాల్పడిందని అధికారంలోకి వచ్చిన నెల రోజులకే చంద్రబాబు తేల్చిపారేశారు. జూలైలో శ్వేతపత్రం పేరుతో జరిగిన కార్యక్ర మంలో ఆయన ఈ లెక్క చెప్పారు. ఆయన నోటివెంట వచ్చిన 'అంకె'ను నిజం చేయడానికి దర్యాప్తు బృందం ఇప్పుడు కథలు అల్లుతున్నట్టు కనిపిస్తున్నది. ఈ కేసులో ప్రభుత్వ ఖజానా నుంచి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడానికి తీసుకున్న నిర్ణయం ఏమన్నా ఉన్నదా? నిబంధనలకు విరుద్ధంగా ప్రజా ధనాన్ని ఎవరికైనా దోచిపెట్టిన అంశం ఇమిడి ఉన్నదా? లంచా లకు ఆశించి ప్రైవేట్ వ్యక్తులకు వనరుల్ని కట్టబెట్టిన వైనం ఈ కథలో కనబడుతున్నదా? మరి స్కామ్ ఎక్కడ? చంద్రబాబును అరెస్టు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ ఇందుకు పూర్తిగా భిన్నమైనది. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం జర్మనీకి చెందిన సీమెన్స్ కంపెనీ ఉదారంగా సాయం చేస్తున్నదనీ, ఇందులో పది శాతం నిధుల్ని సమకూర్చితే వాళ్లు 90 శాతం విడుదల చేస్తారనీ ఓ కట్టుకథను అల్లిపెట్టారు. సీమెన్స్ కంపెనీ ఆ తదనంతర కాలంలో స్వయంగా ఖండించడం వల్ల ఇది కట్టుకథని రూఢీ అయింది. పది శాతం కింద రూ.371 కోట్లను విడుదల చేయాలని ముఖ్యమంత్రి కార్యా లయం నుంచి ఆర్థిక శాఖకు ఆదేశాలు వెళ్లాయి. సదరు సీమెన్స్ నిధులను విడుదల చేయకముందే పది శాతాన్ని విడుదల చేయడం నిబంధనలకు విరుద్ధమన్న అభ్యంతరాలను తోసి పుచ్చి నిధుల విడుదలకు ముఖ్యమంత్రి కార్యాలయం ఒత్తిడి చేసింది. పైగా తాము చెబుతున్న సీమెన్స్ కంపెనీకి కాదు, మధ్యలో ఓ బ్రోకర్ కంపెనీకి ఈ నిధులు బదిలీ చేశారు. అక్కడి నుంచి అందులో 241 కోట్ల రూపాయలు పుణె, అహ్మదా బాదుల్లోని షెల్ కంపెనీల ద్వారా ప్రయాణించి దుబాయ్,సింగపూర్ కంపెనీలకు చేరుకున్నాయని, ఆ పిదప చేరాల్సిన చివరి మజిలీకి కూడా చేరుకున్నాయని సీఐడీ ఆధారాలతో నిరూపించింది. 241 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్‌కు అవస రమైన పరికరాలు కొనుగోలు చేసినట్టు పుణె షెల్ కంపెనీ నకిలీ ఇన్‌వాయిస్‌లు సృష్టించి ఈడీకి దొరికిపోవడంతో ఈ బాగోతం డొంకంతా కదిలింది. చంద్రబాబు అరెస్టు వెనుక ఇంత నిరూ పణ ఉన్నది. జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన మద్యం పాలసీలో ఒక లక్ష్యం ఉన్నది. ఒక సదుద్దేశం ఉన్నది. ఆ లక్ష్యసాధనలో అనుకున్న మేరకు విజయం సాధించారు కూడా! ఇందులో ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే అంశం లేదు. స్కామ్ జరగ దానికి కూడా అవకాశాలు లేవు. చంద్రబాబు సర్కార్ 2015లో మద్యం దుకాణాలు, బార్లపై విధించే ప్రివిలేజ్ ఫీజును తొల గిస్తూ ఒక రహస్య జీవోను విడుదల చేసింది. ఇందులో దురుద్దేశం ఉన్నది. డబ్బు సంపాదించే లక్ష్యం కనిపిస్తున్నది. మద్యం దుకాణాలు గానీ, బార్లు గానీ వాటి ఏడాది టార్గెట్‌ను మించి అమ్మకాలు సాగిస్తే ఆ అదనపు అమ్మకాలపై ప్రభుత్వాలు ప్రివిలేజ్ ఫీజు వసూలు చేసేవి. ప్రభుత్వానికి ఇదొక ఆదాయ వనరుగా ఉండేది. చీకటి జీవో ద్వారా చంద్రబాబు ఆ ఫీజును మాఫీ చేశారు. తద్వారా నాలుగేళ్లలో ఖజానాకు 5 వేల కోట్లు నష్టం జరిగిందని అంచనా! ఖజానాకు గండి పడినందువలన ప్రైవేట్ వ్యాపారులు లాభపడ్డారు. తమకు లాభాలు తెచ్చిపెట్టే నిర్ణయాన్ని తీసుకు న్నందుకు ప్రైవేట్ వ్యక్తులు లంచాలు చెల్లించే అవకాశం ఉంటుందా? ఉండదా? దాన్ని స్కామ్ అంటారా, లేదా? అట్లాగే 2014%-%2019 మధ్యకాలంలో 200 రకాల దిక్కుమాలిన బ్రాండ్లు రంగప్రవేశం చేశాయి. దీనివల్ల లాభాలు పొందింది డిస్టిలరీల వాళ్లు! ఏపీకి మద్యం సరఫరా చేస్తున్న 20 డిస్టిలరీలలో 14 చంద్రబాబు హయాంలో అనుమతి తెచ్చుకున్నవేనని సమా చారం. మిగిలిన ఆరు వేర్వేరు సమయాల్లో అనుమతి పొందాయి. జగన్ అనుమతించిన డిస్టిలరీ ఒక్కటి కూడా లేదు. ఈ విషయాలను పరిశీలించినప్పుడు ఎవరిది పారదర్శక విధా నమో, ఎవరిది కుంభకోణ విధానమో గ్రహించడం బ్రహ్మ విద్యేమీ కాదు. ప్రస్తుత లిక్కర్ కేసు నమోదు వెనుక రాజకీయ దురుద్దేశా లున్నాయని పిటిషనర్లు ప్రాథమికంగా రుజువు చేయగలిగారని

# దేశవ్యాప్త జనాభా లెక్కల సేకరణలో కులగణనను చేర్చేనా..?

భారతదేశం బ్రిటిష్ వారి ఆధీనంలో ఉన్నప్పుడు 1931లో జనాభా లెక్కలతో పాటు కులాల వారీగా లెక్కలు తీశారు. 94 సంవత్సరాల అనంతరం మొదటి సారిగా భారత ప్రభుత్వం ఈసారి జనాభా లెక్కలతో పాటు కులగణను కూడా చేపడుతామని ప్రకటించింది. ఈ కులగణన "సమాజం ఆర్థికంగా, సామాజికంగా బలంగా మారుతుందని, దేశ ప్రగతికి ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగటానికి ఉపయోగపడుతుందని " కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. జనాభా గణన ఎప్పుడు జరుగుతుందనేది ఇంకా వివరాలు రాలేదు. 2021 లో జరగాల్సిన జనాభా లెక్కల సేకరణ ఇంకా జరగలేదు. ఈ లెక్కల్లో జరగబోయేది ఏమిటి..? వెనుక బడిన సమూహాలు పెరుగుతయా? విభజన మరింత పెరుగుతుందా ? బీహార్‌లో కులగణల లోచేపట్టగా, అక్కడి అట్టడుగు వర్గాలలో గతంలో ఉన్నవారికంటే ఎక్కువ ఉన్నట్లు లెక్కలు తేలితే ప్రభుత్వం వారి రిజర్వేషన్ కోటాను పెంచవచ్చు.

### పాతబట్టలను దానం చేయం.. దాచిపెట్టుకుంటాం.!

2024 జాతీయ ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలలో పెరుగుతున్న అసంతృప్తి ప్రతిపక్ష పార్టీలకు ఉత్తేజిత పరిచింది. కులాల ప్రస్తావన లేకుండా ఎన్నికల్లో పాల్గొన్న పార్టీలకు పార్లమెంట్ సభ్యుల సంఖ్య తగ్గిపోవడానికి ఇదొక కారణమైపోయింది. మైనారిటీలో పడిపోయారు. 2023లో చాలా రాష్ట్రాల్లో కుల సర్వేలు నిర్వహించారు. గతంలో కంటే అణగారిన కులాలలో చాలా ఎక్కువ మంది ఉన్నారని తేలింది. 2011 లో రాస్త్రం లో ఒక కుబీల సర్వే జరిగింది. దాని పూర్తి ఫలితాలను బహిరంగ పరచలేదు. 2014 అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఒక రోజు సర్వే పేరిట రాష్ట్రమంతటా సెలవుదినంగా ప్రకటించి, అందర్నీ ఇళ్లలోనే ఉండాలనే నిబంధన విధించి, ప్రభుత్వ ఉద్యోగులతోనే సమగ్ర సర్వే ఒకటి నిర్వహించింది. కానీ దాని ఫలితాన్ని బహిర్గత పరచలేదు. ఆ డాటాను దేనికి వాడుకున్నారో కూడా చెప్పలేదు. 2014 అనంతరం తెలంగాణలో మరో మూడు సర్వే లు జరిగాయి. అన్నీ సమగ్ర అన్నారు. నిజానికి అన్ని అసమగ్రమే. గణాంకాలు ఒకదానితో మరొకటి సరిపోలక వివాదాస్పదమైంది.

### జెండా పాతిన బలూచిస్తాన్.. ప్రాంతీయ ఉద్యమాలతో జయకేతనం

ఇంటి పన్ను, కరెంటు బిల్లు, వాటర్ బిల్లు కచ్చితంగా అన్నీ ఇళ్ళలో వసూలు చేసే ప్రభుత్వాలు కులగణను ఆ స్థాయిలో ఎందుకు చేయలేకపోతుంది ? 12 ఏళ్లలో కొత్త రేషన్ కార్డు ఇవ్వలేకపోయారు. గతంలో ఇలాంటి సర్వే లు ప్రభుత్వ ఉద్యోగులు చేసేవారు. ఇప్పుడు అంతా ఔట్ సోర్సింగే ఒక ప్రధాన కాంట్రాక్టర్ అతని క్రింద మరో సబ్ కాంట్రాక్టర్ వారి కింద ఎలాంటి యోగ్యత లేని పేరుకూడా సరిగ్గా రాయలేని ఏమ్యూనిరేటర్ల. సర్వేలో చాంతడంత కలెక్ట్ చేసే అంశాలు ఐదు పదుల అంశాలు పేరుకి కులగణన. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే. ఎమ్యూనరేటర్లు వాటిని పలకలేక, అడగలేక నాలుగు, అయిదు ప్రశ్నలతో ముగించేవారు. కొన్ని చోట్ల ఆస్తుల వివరాలు అడుగుతున్నారని జవాబు ఇవ్వలేక ఇంటి వాళ్ళు వచ్చిన వారిని తిప్పి పంపారు. ఇక ఎమ్యూనరేటర్లు ప్రతి ఇంటికి తిరగకుండా అక్కడక్కడ పని చేసుకుని వెళ్లిపోయేవారు. అందుకే ఏ సర్వే కూడా అధికారికం కాలేకపోయాయి.

### స్కైలాబ్.. మానవ సంబంధాలను ఏకం చేసిన ఉపగ్రహం

కులం అంటే ఎన్నికల ప్రచార అస్త్రం కాకూడదు. ఎటువంటి పక్షపాతం లేకుండా ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బాధ్యతగా చెయ్యాల్సిన సర్వే ఇది. భారతదేశంలో కుల వ్యవస్థ హిందూ గ్రంధాలలో మూలాలను కలిగి ఉంది. చారిత్రకంగా జనాభాలో సోపానక్రమంలో క్రమబద్ధీకరించబడింది. ఇది ప్రజల వృత్తులను నిర్వచించింది. వారు ఎక్కడ నివసించాలి, జన్మించిన కుటుంబ పరంగా ఎవరిని వివాహం చేసుకోవాలి, ఉమ్మడి ప్రదేశాల్లో ఏ బావిలో నీరు తాగాలి, వందల ఏళ్లుగా కోట్లాదిమంది కి ఈ కుల వ్యవస్థ జీవితాన్ని నిర్దేశిస్తుంది. విద్య నుండి ఉద్యోగావకాశాల వరకు. గ్రామాల నుండి పట్టణాల వరకు, అక్కడి నుంచి విదేశాల వరకు. అంటరానితనం దేశమంతా విస్తరించి ఉంది.

### బ్యాంక్ మెసేజ్‌లలో ఈ కోడ్స్‌కు అర్థాలేంటో తెలుసా?

# తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న పోరాట యోధులకు, ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

## ఎంపీ రవిచంద్ర





వరంగల్ (**కదిలించే వార్త**) **జున్ 01:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్ని వర్గాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు అన్ని రంగాలలో కొనసాగుతున్న అన్యాయాలను చూసి సహించలేక తమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు డిప్యూటీ స్పీకర్ పదవిని త్యజించి 2001లో టీఆర్ఎస్ స్థాపించారన్నారు. మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గాన్ని కేసీఆర్ అనుసరించి మహోద్యమాన్ని నిర్మించారని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజల చిరకాల ఆకాంక్షను సాకారం చేశారని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. అభివృద్ధి,సంక్షేమం రెండు కండ్లుగా మహానేత కేసీఆర్ పదేళ్ల సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారన్నారు. పాతబడిపోయిన రాష్ట్ర ప్రధాన పరిపాలనా కేంద్రం సచివాలయాన్ని అధునాతనంగా, అద్భుతంగా కట్టించి, దానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం జరిగిందన్నారు.నగరం నడిబొడ్డున, సచివాలయానికి సమీపాన 125 అడుగుల మహనీయులు అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ నెలకొల్పడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. నేరాలను అరికట్టేందుకు,ప్రజల భద్రతకు అధునాతన సాంకేతిక విలువలతో కూడిన పోలీస్ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్ మహానగరంలో వాహనాల రాకపోకలు సజావుగా ముందుకు సాగేందుకు గాను పలు ఫ్లైఓవర్స్, అండర్ పాసులు నిర్మించారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన సుస్థిరమైన పాలన కొనసాగుతుండడం, శాంతిభద్రతలు సజావుగా ఉండడం, సరళమైన విధానాలతో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తరలివచ్చాయని, అమెజాన్, గూగుల్,మైక్రోసాఫ్ట్, ఆపిల్,ఉబెర్, ఇన్ఫోసిస్ తదితర బహుళజాతి సంస్థలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాయని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా 23 జిల్లాలను ఏర్పర్చి ప్రభుత్వ శాఖలన్నింటిని ఒకేచోట చేరుస్తూ కలెక్టరేట్లను కట్టించారని, వైద్య, నర్సింగ్ కళాశాలలను ప్రారంభించారని ఎంపీ వద్దిరాజు కొనియాడారు. మహనేత కేసీఆర్ కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేసి మూడేళ్ల స్వల్ప కాలంలోనే పూర్తి గావించి సుమారు 2,45,000 ఎకరాలకు సాగునీళ్లను సమృద్ధిగా అందించి తెలంగాణను సస్యశ్యామలంగా, అన్నపూర్ణగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఇక సంక్షేమం విషయానికొస్తే, కేసీఆర్ పేద బడుగు బలహీన వర్గాల వారందరికి మేలు జరిగేలా పథకాలు, కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుపర్చారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.అన్ని వర్గాల పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యనందించేందుకు 1104 గురుకులాలను నడిపించిన గొప్ప పాలనాదక్షులు కేసీఆర్ అని పేర్కొన్నారు.విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే యువత కోసం ఓవర్సీస్ పథకాన్ని ప్రవేశపెట్టి 20లక్షల చొప్పున ఉచితంగా సాయ మందించారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. వృద్ధాప్య, వితంతు, గీత, నేత, బీడీ కార్మికులు, వికలాంగులకు పింఛన్ సాయాన్ని పెంచారని, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తెచ్చి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు రూ.1,00,116 ఉచితంగా అందించారన్నారు. మాతా శిశు సంరక్షణకు కేసీఆర్ కిట్,అమ్మ ఒడి కార్యక్రమాలు, అంగన్ వాడీల ద్వారా, ప్రభుత్వ పాఠశాలల్లో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించారని ఎంపీ వద్దిరాజు వివరించారు. ఇదంతా కూడా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు, సుదీర్ఘ రాజకీయ, పాలనానుభవం కలిగిన కేసీఆర్ తోనే సాధ్యమయిందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు ముఖ్యంగా 2 కోట్ల 45లక్షలకు పైగా ఎకరాలకు సమృద్ధిగా సాగునీరందించి తెలంగాణను సస్యశ్యామలమైన అన్నపూర్ణగా తీర్చిదిద్దారని తెలియజేస్తూ. రాష్ట్ర వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా కేసీఆర్ సుపరిపాలనను మరోసారి గుర్తు చేస్తూ తెలంగాణ వాసులు, దేశవిదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన తెలంగాణ బిడ్డలందరికి ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీడలు ప్రతిభ పాటవాలకు, శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహద పడుతాయి - ఎంపీ రవిచంద్ర





వరంగల్ (**కదిలించే వార్త**) **జున్ 01:**ఆటలు ఆడడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆరోగ్యం పెంపొందుతాయని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు .ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రులు స్వర్గీయ వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ఖమ్మం వర్తక సంఘం ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన నేషనల్ ఛాంపియన్ షిప్ -2025 కరాటే పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రుల చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, కరాటేను కూడా క్రీడలలో భాగంగానే చూడాల్సి ఉంటుందని, ఇందులో బాగా రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఎంతో మంది కీర్తి గడించిన వారు ఉన్నారన్నారు. చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని, శ్రద్ధ చూపాలని, ఇందులో కూడా చక్కని భవిష్యత్తు ఉందని విద్యార్థులకు ఉద్భోద చేశారు. ఖమ్మంకు చెందిన పోలీస్ అధికారి సాధుల సారంగపాణి కూతురు మేఘన షూటింగ్ లో విశేష ప్రతిభ కనబరుస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించారని ఎంపీ రవిచంద్ర వివరించారు. మేఘన, సానియా మీర్జా, నిఖత్ జరీనా వంటి ప్రముఖ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని బాలికలు ఆయా క్రీడల్లో రాణించాలని ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు. కరాటే నేర్చుకోవడం చాలా మంచిదని స్వీయరక్షణకు ఇది దోహదపడుతుందని చెప్పారు. కరాటేలో సుదీర్ఘ అనుభవం గడించిన, వివిధ పోటీలలో విశేష ప్రతిభ చూపి ఎన్నో మెడల్స్ సాధించిన జల్లెల శ్రీనివాసరావు సుమన్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే-దూ అకాడమీ ఇండియా పేరుతో, మా తల్లిదండ్రులు వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ప్రతి ఏటా హైదరాబాద్, వరంగల్, ఖమ్మం నగరాలలో పోటీలు నిర్వహిస్తుండడం అభినందనీయమని ఎంపీ వద్దిరాజు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర బాలబాలికల కరాటే పోటీలను కొద్దిసేపు తిలకించి వారిని మరింత ఉత్సాహపరిచారు, ప్రోత్సహించారు, పోటీలలో ప్రతిభ చూపిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జి కే.మురళీమోహన్, సినీ హీరో రణధీర్, సినీ నిర్మాత తాజ్, ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, బీఆర్ఎస్ నాయకుడు తోట వీరభద్రం,పోలీస్ ఇన్స్పెక్టర్ స్వామి తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.

## వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించిన వ్యవసాయ అధికారులు.



పామిడి (**కదిలించే వార్త**) **జున్ 01:** పామిడి మండల పరిధిలోని కండ్లపల్లి,ఎద్దులపల్లి గ్రామాల్లో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి లీనా వసుంధర నేతృత్వంలో జిల్లా వ్యవసాయ అనుబంధ శాఖ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు నిర్వహించారు.వ్యవసాయంలో ఆధునాతన సాంకేతికతలను అనుసంధానించి వ్యవసాయ రంగంలో రైతులను అభివృద్ధి చేసేందుకు విక్షిత్ కృషి సంకల్ప అభియాన్ ఎంతగానో దోహపడుతుందని,మండల వ్యవసాయ శాఖ అధికారిని లీనా వసుంధర రైతులతో సూచించారు. ప్రతి రైతు ఆరోగ్యమైన ఆహారాన్ని తినాలని దానికై ప్రకృతి వ్యవసాయాన్ని పాటించాలని శాస్త్రవేత్తలు తెలిపారు.డ్రోన్ ద్వారా వ్యవసాయ పంటలకు పురుగుమందులు పిచికారి చేసుకోవాలని, ఇందులో భాగంగా సొరకాయల పేట గ్రామంలో ఒక డ్రోన్ ను వ్యవసాయ శాఖ ద్వారా 80% సబ్సిడీతో అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. ఎకరాకు 400 రూపాయలు చెల్లించి తక్కువ సమయంలో పురుగుల మందు పిచికారిణి పూర్తి చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో లీనావసుంధర, డి ఆర్ డి ఎ ఏపిఎం నల్లప్ప బీటీఎం గుత్తి.లావణ్య, ఏ ఈ ఓ శ్రీనివాసరావు ఎంపీ ఈవో లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ మరియు రైతులు పుల్లారెడ్డి శివారెడ్డి సురేష్ శ్రీనివాస్ సూరి వెంకటరామిరెడ్డి సుదర్శన్, ఇమాములు వీరాంజనేయులు రాజు శ్రీనివాస్ రెడ్డి గోవిందరాజులు పరమేశ్వర్ రెడ్డి ప్రతాపరెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ నీలం సంజీవరెడ్డి వర్ధంతి

### నివాళులర్పించిన ఏ సి డి సి బ్యాంకు మాజీ చైర్మన్ కోనారెడ్డి, నల్లపరెడ్డి



గార్లదిన్నె (**కదిలించే వార్త**) **జున్ 01:** మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో నీలం సంజీవరెడ్డి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏ సి డి సి బ్యాంక్ మాజీ చైర్మన్ కోన రెడ్డి,నల్లప్పరెడ్డి, రెడ్డి సంజీవరెడ్డి ,విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నల్లపురెడ్డి మాట్లాడుతూ నీలం సంజీవరెడ్డి నాగార్జునసాగర్ శ్రీశైలం డాం నిర్మించి అక్కడ నుంచి సొంత జిల్లాకు నీరు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని దేశంలోనే ఏకగ్రీవంగా ఎన్నికైన ఏకైక రాష్ట్రపతిని రెండు పర్యాయలు మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగాను రెండు పర్యాయాలు లోక్సభ స్పీకర్ గాను ఒకసారి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగానుపనిచేశారు అని కొనియాడారు. ఈ సందర్భంగా ఏకే నరసింహులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నీలం సంజీవరెడ్డి జయంతి వర్ధంతి ఘనంగా నిర్వహిస్తున్నామని చుట్టుప చుట్టుపక్కల గ్రామాలు ఇల్లూరు కల్లూరు కల్లుమడి తరిమెల ఎగుపల్లి గ్రామ ప్రజలందరూ కలిసి వర్ధంతి రోజున ఆయన చేసిన సేవలు స్మరించుకుంటున్నామని ఆయన అడుగుజాడల్లో నీలం సంజీవరెడ్డి ఆశయాలు ముందు తీసుకెళ్తామని తెలిపారు.

**వర్ధంతిని**

పురస్కరించుకొని ఇల్లూరు సంగప మాట్లాడుతూ మావూరికి చదువు పరంగా ఎంతో మేలు చేశారు.సొంతంగా నీలం రాజశేఖర్ రెడ్డి తమ 5 ఎకరాల 50 సెంట్ల భూమిని పాఠశాల నిర్మాణం కోసం ఉచితంగా వ్రాసి ఇచ్చారు . ఇంత చేసినా నీలం సంజీవరెడ్డి పేరు గాని రాజశేఖర్ రెడ్డి పెరుగని ఎక్కడాలేదు. వారి పేరు మీదుగా హై స్కూల్ ముందు ముఖద్వారంను నిర్మించి దానిపై నీలం రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలగా నామకరణం చేయాలని కోరారు. డాక్టరు నీలం సంజీవరెడ్డి విగ్రహాన్ని ఊర్లో ఆయన ఇంటికి వెళ్ళే దారిలో ఏర్పాటు చేయవలసిందిగా డిమాండ్ చేశారు. నీలం సంజీవరెడ్డి దేశానికి చేసిన సేవలను, అలంకరించిన పదవులను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తరిమెల కోనారెడ్డి, నలపరెడ్డి, సుధాకర్ రెడ్డి ,గబ్బా రామకృష్ణ,పుల్లారెడ్డి,పెద్దన్న, ఎ.కే.నరసింహులు. ఆంధ్ర సంగప్ప. ఆకుల నాగరాజు. తూర్పింటి నరసింహులు,గంగాధర్, సంజీవరెడ్డి గూర్చి వివరించారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల (**కదిలించే వార్త**) **జున్ 01:** హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నందు నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి పథకం లబ్ధిదారుల వివరాలు ఫోటో గ్యాలరీ రూపంలో ఏర్పాటు చేయాలని నియోజకవర్గంలోని లబ్ధిదారులకు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు, కొత్త రేషన్ కార్డులు, నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ వికాసం కి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను అందజేయనున్నట్లు తెలిపారు.

## పట్టణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

### మంద నాగరాజు కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్.



పరకాల (**కదిలించే వార్త**) **జున్ 01:** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ శాసనసభ్యుడు రేవురి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా స్థానిక ఎమ్మేల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 9-00 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 3-00 గంటలకు సంక్షేమ పథకాల జాతర వ్యవసాయ మార్కెట్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాసం, లబ్ధి దారులకు మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి పట్టణంలో ప్రతి వార్డు పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు, రాజీవ్ యువ వికాస లబ్ధిదారులు హాజరుకావాలని కావున ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, నామినేటెడ్ చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, సమన్వయకమిటి సభ్యులు, వార్డ్ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని ఇట్టి సభను విజయవంతం చేయగలరని తెలియజేశారు.

## గోల్డ్ మెడల్ సాధించిన నందిని కి శుభాకాంక్షలు తెలిపిన రాజు స్వేరో



పరకాల (**కదిలించే వార్త**) **జున్ 01:** ఆసియా అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో భారత క్రీడాకారుల స్వర్ణ సంబరం కొనసాగుతోంది. శుక్రవారం జరిగిన పోటీల్లో ఏకంగా ముగ్గురు అథ్లెట్లు పసిడి పతకాలు కొల్లగొట్టారు. తెలుగమ్మాయి అగసర నందిని మహిళల హెప్టాథ్లాన్ (5941 పాయింట్లు)లో విజేతగా నిలిచింది. ఈ క్రమంలో సోమా బిశ్వాస్ (2005), స్వప్నా బర్మన్ (2017) తర్వాత ఆసియా అథ్లెటిక్స్‌లో స్వర్ణం నెగ్గిన మూడో భారత మహిళా హెప్టాథ్లెట్‌గా నందిని రికార్డుకెక్కింది ఈ సందర్భంగా తెలుగు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పురపాలక సంఘం పరకాల పట్టణానికి చెందిన బొచ్చు రాజు స్వేరో వరంగల్ ఎంపీ కంటెస్టెంట్ మాట్లాడుతూ నందిని స్వేరో గురుకుల పాఠశాలలో చదువుతూ అప్పటి గురుకుల పాఠశాల కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రోత్సాహంతో పేదింటి బిడ్డలను ప్రపంచ వేదికపై నిలబెట్టినందుకు మహా మేధావి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇచ్చిన మెలకువలు వారి ప్రోత్సాహం వలన మట్టిలోని మాణిక్యాన్ని వెలికి తీసిన మహా నాయకుడు అతడు చెప్పిన విద్య వల్ల నందిని వివిధ దేశ, రాష్ట్రాలలో క్రీడ పోటీలలో ముందంజలో నిలుస్తూ నేడు ఆసియా క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించినందుకు నందిని స్వేరోకు రాజు స్వేరో ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంఘం ఎన్నికలు ప్రశాంతం

### ప్రధాన ఎన్నికల అధికారి దశరథ రావు



వరంగల్ (**కదిలించే వార్త**) **జున్ 01:** ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంఘం ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో హనుమకొండ హంటర్ రోడ్డు లోని వెలమ సంఘం కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి దశరథరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉమ్మడి వరంగల్ జిల్లాలో వెలమ సంఘం ఎన్నికలు నిర్వహించకుండానే ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకునే వారని కానీ ఈసారి పోటీ ఎక్కువగా ఉండటం వల్ల ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రత్యక్ష ఎన్నికలు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు నిర్వహించడం జరిగినది అన్నారు. ఎన్నికల అనంతరం మధ్యాహ్నం నాలుగు గంటల నుండి కౌంటింగ్ ప్రారంభమవుతుందని కౌంటింగ్ అనంతరం ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి పిన్నింటి ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## యోగ సాధన తో సంపూర్ణ ఆరోగ్యం

### పురపాలక కమిషనర్ రాముడు



పులివెందుల (**కదిలించే వార్త**) **జున్ 01:** యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని పులివెందుల పురపాలక కమీషనర్ రాముడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా మున్సిపల్ కమిషనర్ డి రాముడు ఆదేశానుసారం మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం లో యోగా గురువు వెంకట రామిరెడ్డి యోగా శిక్షణా కార్యక్రమానికి హాజరైన వారికి మానవ శరీరం పై యోగా ప్రభావం మరియు ప్రయోజనాలు గురించి తెలియ జేసి పలు యోగా ఆసనాలు వేయించడమైనది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



పులివెందుల (**కదిలించే వార్త**) **జున్ 01:** పులివెందుల పట్టణ పరిధిలోని నాగార్జున స్కూల్లో 1998-1999 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పులివెందులలోని రాణి తో వద్ద ప్రతి ఒక్కరు కలిసి గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 10వ తరగతి పూర్తి చేసుకుని 25 సంవత్సరాలు గడుస్తున్న శుభ సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఫంక్షన్ లాగా గెట్ టుగెదర్ నిర్వహించుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని,ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ప్రతి ఒక్కరూ నిక్ నేమ్‌లతో పిలుచుకున్నారు. తీపి జ్ఞాపకలను గుర్తు చేసుకొంటూ యోగక్షేమాల గురించి ప్రస్తుతం ఎవరెవరు ఏ పరిస్థితుల్లో ఉన్నారు అంటూ తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్ రెడ్డి, నారాయణ,ప్రకాష్, మల్లికార్జున్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, బాల గంగిరెడ్డి, జయ కుమారు, రఘు, చంద్రశేఖర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ



పులివెందుల (**కదిలించే వార్త**) **జున్ 01:** పులివెందులలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం పులివెందుల నియోజకవర్గ వైసిపి నాయకుల ఆధ్వర్యంలో ఈనెల 4వ తారీఖు నిర్వహించబోవు వెన్నుపోటు దినం పోస్టర్లను పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైయస్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల నాలుగో తారీఖు పాత ఎమ్మెల్యే ఆఫీస్ వద్ద నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నిర్వహించబోవు వెన్నుపోటు దినం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిస్తూ, కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా రాష్ట్ర ప్రజ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కారణం గా ప్రజలను మోసం చేసి సూపర్ సిక్సు అంటూ ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా తుంగ లో తొక్కిన కారణంగా వీటిని నిరసిస్తూ,ఈనెల నాలుగవ తేదీన జరగబోవు కార్య క్రమానికి ప్రజలునాయకులు, కార్యకర్తలు ఈ కార్య క్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్ రెడ్డి, కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న, లక్ష్మీ భార్గవి,వేముల మండలం వైకాపా నాయకులు భయపరెడ్డి, నాగేళ్ల సాంబశివరెడ్డి, బండి రామమోహన్ రెడ్డి, బాబు రెడ్డి, బలరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, మస్తాన్, డేనియల్ బాబు, పద్మనాభ రెడ్డి, శ్రీరాములు, సంపత్ ఫక్రుద్దీన్, ఆదినారాయణ రెడ్డి, సూరి, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏపీ రాష్ట్ర స్థాయి మోడల్ లాసెట్ విజయవంతం :సాకే నరేష్




అనంతపురం, (కదిలించే వార్త) జున్ 01: ఏపీ బిసి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఏపీ మోడల్ లాసెట్ పరీక్ష విజయవంతమైందని బిసి న్యాయవాదుల సంఘం రాష్ట్ర కన్వీనర్ సాకేనరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ మోడల్ లాసెట్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామని ఇది తొమ్మిదవదని తెలిపారు, అనంతపురం నెహ్రూ స్కూల్ నందు నిర్వహించిన మోడల్ లాసెట్ పరీక్షను అభ్యర్థులు సద్వినియోగం చేసుకున్నారని, ఈ పరీక్ష నిర్వహించినందుకు అభ్యర్థులు హర్షం వ్యక్తం చేశారని అభ్యర్థులు ప్రధాన పరీక్షను కూడా బాగా రాయాలని సాకేనరేష్ ఆకాంక్షించారు, అనంతరం ఈ పరీక్షలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో మార్కులు వచ్చిన అభ్యర్థులకు బహుమతులు ప్రధానం చేశారు ప్రథమ బహుమతి కె. యశస్విత, ద్వితీయ బహుమతి ఎ. గౌస్, తృతీయ బహుమతి ఎ. సాదిక్ హుస్సేన్ లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ వెంకటస్వామి, సచివాలయం ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, న్యాయవాదులు రఘు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## పంపనూరు ఆలయంలో వైభవంగా స్వామివారి కల్యాణోత్సవం





ఆత్మకూరు (కదిలించే వార్త) జున్ 01: మండల పరిధిలోని పంపనూరు ఆలయంలో జ్యేష్ఠ మాస శుద్ద షష్ఠి ఆదివారం ఆశ్లేష నక్షత్రం సంధర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానము నందు లోక కళ్యాణార్థము "శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కళ్యాణోత్సవము" నిర్వహించారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి సర్ప సూక్త పాలాభిషేకం, పంచామృత అభిషేకం, ఆకుపూజ , అలంకరణ నిర్వహించి సామూహిక అర్చనలు చేశారు. అనంతరం మహానైవేద్యం సమర్పించి మహామంగళహారతితో పూజ పూర్తి గావించారు. స్వామివారికి పల్లకి సేవ చేశారు. కుజదోష, కాలసర్పదోష, సర్పదోష నివారణ కొరకు యాగ మంటపంలో "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హెూమము" నిర్వహించారు. భక్తులు స్వామివారి అభిషేకము, హెూమము, మరియు కళ్యాణోత్సవములో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సుబ్రహ్మణ్యేశ్వర అన్నదాన సమితి వారి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## కార్డుదారులకు ఇబ్బంది లేకుండా రేషన్ సరుకులు పంపిణీ చేయాలి

### -జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



కూడేరు (కదిలించే వార్త) జున్ 01: రేషన్ కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ రేషన్ డీలర్లకు ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ కూడేరు మండలం కమ్మూరులో రేషన్ షాపు తనిఖీ చేశారు. కార్డుదారులకు సరుకుల పంపిణీ తీరును పరిశీలించారు. ప్రతి నెల ఒకటవ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి 12 గంటల వరకూ, సాయంత్రం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు సరుకుల పంపిణీ చేపట్టాలని డీలర్లకు ఆదేశించారు. తూకాల్లో తేడా రాకూడదన్నారు. సరుకులు సక్రమంగా పంపిణీ చేయలేదని కార్డుదారుల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బియ్యం నాణ్యత ,సరుకుల పంపిణీ పై కార్డుదారులతో కలెక్టర్ ఆరా తీశారు.తర్వాత చిట్టెమ్మ అనే కార్డుదారురాలు ద్వారా రేషన్ బియ్యంతో వండిన అన్నాన్ని తిని రుచి చూశారు. కార్యక్రమంలో ఆర్డిఓ కేశవ నాయుడు, తహసిల్దార్ మహబూబ్ బాషా , సి ఎస్ డి టి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



## ఇష్టారాజ్యంగా పది మూల్యాంకనం.. విద్యార్థులకు శాపం

### -వైఎస్సార్ సిపి విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి




కూడేరు, (కదిలించే వార్త) జున్ 01: పదో తరగతి విద్యార్థుల జవాబు పత్రాల మూల్యాంకనాన్ని ప్రభుత్వం ఇష్టారాజ్యంగా నిర్వహించింది. అది విద్యార్థులకు శాపంగా మారిందని వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథరెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన కూడేరులో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం గొప్పలకు పోవడంతోనే మూల్యాంకనం తప్పులు తడకగా జరిగిందన్నారు. దీంతో ఉన్నత చదువులు చదివి బంగారు భవిష్యత్తు పొందాల్సిన విద్యార్థుల జీవితం నాశనమైందన్నారు. విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరికాదన్నారు. ప్రభుత్వం తప్పిదంతోనే విద్యార్థులకు అన్యాయం జరిగింది .కాబట్టి ఎలాంటి ఫీజు లేకుండానే రీవాల్యుయేషన్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మూల్యాంకనం వైఫల్యానికి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. విద్యార్థులకు న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## క్రికెట్ టోర్నీ విజేత ఎస్బీఐ జట్టు రన్నర్స్ గా సీఏల జట్టు

### బ్యాటింగ్ చేసి టోర్నీని ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి..



అనంతపురం అర్బన్,(కదిలించే వార్త) జున్ 01: అనంతపురం చార్టర్డ్ అకౌంటెంట్స్ స్పోర్ట్స్ క్లబ్ వారు ఆదివారం నిర్వహించిన క్రికెట్ టోర్నీని ఎస్బీఐ జట్టు గెలుచుకుంది. రన్నర్స్ గా సీఏల జట్టు నిలిచింది. నగరంలోని ఆర్డీటీ స్టేడియం రెండవ మైదానంలో ఉదయం 8 గంటలకు ఈ టోర్నీ ప్రారభమైంది. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై టోర్నీని ప్రారంభించారు. ఉదయం 8 గంటలకు మైదానానికి చేరుకున్న ఆయనకు టోర్నీ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం బ్యాటింగ్ చేసి టోర్నీని ఎమ్మెల్యే ప్రారంభించారు. తొలుత కిమ్స్ సవీరా డాక్టర్లు, చార్టర్డ్ అకౌంటెంట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో డాక్టర్ల జట్టుపై సీఏల జట్టు విజయం సాధించింది.





అనంతరం ఎస్బిఐ, ఏపీజీబీ జట్ల మధ్య మ్యాచ్ జరగగా ఎస్బీఐ జట్టు విజయం సాధించింది. ఫైనల్స్ లో ఎస్బీఐ జట్టు టోర్నీ విజేతగా నిలవగా, సీఏల జట్టు రన్నర్స్ కు పరిమితం కావాల్సి వచ్చింది. వల్లభ డెవలపర్స్, బౌన్స్ కిడ్స్ క్లబ్ అండ్ గేమ్ జోన్ సహకారంతో నిర్వహించిన ఈ టోర్నీలో విన్నర్స్, రన్నర్స్ జట్లకు ఆదివారం సాయంత్రం బహుమతులు ప్రదానం చేశారు.

# రేషన్ పంపిణీ పై ఒక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి సంచలన ప్రకటన

పాత విధానంలో రేషన్ పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

గత ఐదేళ్లలో ఇంటివద్దకే రేషన్ అంటూ 1600 కోట్ల దోపిడీకి తెర లేపారు

ఇక నుంచి నెలలో 15 రోజులపాటు 2 పూటలా రేషన్ పంపిణీ ఉంటుంది


రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్న ఎమ్మెల్యే





అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జున్ 01: రేషన్ పంపిణీపై ఇక నుంచి ఒక గట్టి నిఘా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటించారు. ఇవాళ అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో పాత పద్ధతిలో రేషన్ పంపిణీని ఆయన ప్రారంభించారు. నగరంలోని హౌసింగ్ బోర్డ్ లో ఉన్న 91వ రేషన్ దుకాణం, అలాగే హమాలీ కాలనీలోని 96వ రేషన్ దుకాణం, నాయక్ నగర్లోని 38వ రేషన్ దుకాణాలను ప్రారంభించి ప్రజలకు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, పౌరసరఫరాల శాఖ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కొందరు వృద్ధులకు నేరుగా ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే రేషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసిపి పాలనలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయని ఇందులో రేషన్ పంపిణీ కూడా అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఇంటి వద్దకే రేషన్ అంటూ ఎండియూ వాహనాలను తీసుకొచ్చి 1600 కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. ఈ ప్రజా సొమ్మును పక్కదారి పట్టిస్తూ ఎక్కడా ఇంటింటికి రేషన్ పంపిణీ చేయకుండా ప్రజలను అవస్థలకు గురిచేశారన్నారు. అంతే కాకుండా ఎప్పుడు రేషన్ వస్తుందో తెలియక చాలామంది పనులు మానుకొని ఇంటి వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇలా రేషన్ పంపిణీ చేయకుండా పెద్ద ఎత్తున బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు, విదేశాలకు ఎగుమతి చేస్తున్న వైనాన్ని కూడా కూటమి ప్రభుత్వం వచ్చాక బయటపెట్టిందన్నారు. ఈ విధానంలో మార్పు రావాలని అక్రమ బియ్యం ఎగుమతులకు చెక్ పెట్టడమే కాకుండా పాత విధానంలో రేషన్ విధానాన్ని పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇకనుంచి నెలలో 15 రోజులు పాటు రెండు పూటలా రేషన్ పంపిణీ ఉంటుందన్నారు. దివ్యాంగులు, 65 ఏళ్ల పైబడిన వారికి ఇంటి వద్ద రేషన్ ఇస్తామన్నారు. అర్బన్ నియోజకవర్గంలో ఎక్కడైనా రేషన్ పంపిణీ సక్రమంగా చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. పదేపదే తిప్పుకున్నా లేదంటే తూకాల్లో మోసాలకు పాల్పడినా చర్యలు తప్పవన్నారు. బియ్యం అక్రమ రవాణా ఉన్నట్లు తెలితే అక్కడ డీలర్ షిప్ లు కూడా క్యాన్సిల్ చేస్తామని హెచ్చరించారు. ఈ ప్రభుత్వంలో అవినీతికి తావు లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.










# మహిళ క్రికెట్ కు ఉజ్వల భవిషత్తు

క్రమశిక్షణ తో క్రికెట్ ఆడండి

అండర్-15, అండర్-19 సెలెక్షన్స్ కు 72 మంది మహిళ క్రికెటర్లు హాజరు

మచ్చా రామలింగారెడ్డి మాజీ మేనేజర్, అంధ్ర మహిళ క్రికెట్ ఆపరేషన్స్





అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జున్ 01: అనంతపురం మహిళ క్రికెట్ కు రాష్ట్రంలో దేశంలో ఉజ్వల భవిష్యత్తు వుందని, మహిళ క్రికెటర్లు క్రమశిక్షణతో క్రికెట్ ఆడాలని అప్పుడే ఉన్నత స్థాయిలో రాణించగలరని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం అనంతపురం ఆర్డీటీ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి అండర్ 15, అండర్ 19 సెలెక్షన్స్ ను అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహించింది మహిళ క్రికెట్ సెలెక్షన్స్ కు 72 మంది మహిళ క్రికెటర్లు హాజరుకగా సెలెక్షన్స్ ట్రాయల్స్ కు ముఖ్యఅతిథిగా మచ్చా రామలింగారెడ్డి మాజీ మేనేజర్ ఆంధ్ర మహిళ క్రికెట్ ఆపరేషన్స్ పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి వి.భీమలింగరెడ్డి అనంతపురం జిల్లా క్రికెట్ కార్యదర్శి అధ్యక్షత వహించారు. మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో మహిళా క్రికెట్ అభివృద్ధి చెందడం పట్ల తాను హర్షం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు క్రీడల్లో ముఖ్యంగా క్రికెట్లో రాజకీయాలకు తావు ఇవ్వద్దని తమ క్రీడా నైపుణ్యాలతోనే క్రికెట్ లో రాణించాలని యువ క్రికెటర్లకు సూచన చేశారు. గతంలో అనంతపురం జిల్లా మహిళ క్రికెట్ దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచిందాని దేశంలో మొదటి మహిళా క్రికెట్ కార్యాలయం అనంతపురం నీలం సంజీవరెడ్డి స్టేడియంలో నిర్మించామని క్రికెట్ కి కేంద్ర బిందువుగా అనంతపురం ఉండేదాని అనేక మంది అంతర్జాతీయ, జాతీయ మహిళ క్రికెటర్లను ఆనంతకు తీసుకువచ్చి అనంతపురంలో క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించామని తెలిపారు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి వి.భీమలింగ రెడ్డి మాట్లాడుతూ రాబోయే సెలెక్షన్స్ మ్యాచ్లకు సెలక్షన్ కమిటీ ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేస్తుందని తెలిపారు అండర్ 15, అండర్ 19 సెలక్షన్ కమిటీ సభ్యులుగా సీనియర్ ప్లేయర్స్ డి. అనిత, పి.రాధిక, ఎస్. అరుణ నిర్వహించారు వీరు క్రీడాకారుల నైపుణ్యాలను అంచనా వేసి, జట్టును ఖరారు చేయడానికి తదుపరి ఎంపిక మ్యాచ్లను నిర్వహించడానికి అభ్యర్థులను ఎంపిక చేశారు. సెలెక్షన్స్ ను ఏసీఏ సౌత్ జోన్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ సాగర్ చౌదరి, సీనియర్ ఆటగాళ్ళు షాబుద్దీన్, కమలాకర్ నాయుడు, ప్రసాద్, విజయ్ రాజుకోచ్లు కె.నరేష్, ఫిట్నెస్ ట్రైనర్ బొమ్మన్న పర్యవేక్షించారు.

## సి డి సి సి డిసి మాజీ బ్యాంక్ చైర్మన్ గార్లదిన్నె నారాయణరెడ్డి జన్మదిన వేడుకలకు హాజరై కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు




నార్పల, (కదిలించే వార్త) జున్ 01: నార్పలలోజూన్ 4వ "వెన్నుపోటు దినం". భారీగా తరలిరావాలని వైసీపీ శ్రేణులకు పిలుపు.

జనం కోసం జగన్..జనం సేవ కోసం మనం. టీడీపీ బెదిరింపులకు వైసీపీ బయపడదు. రైలు ఎక్కి దిగితే కడప మీ అడ్డా అవుతుందా. మాజీ మంత్రి వైసీపీ సింగనమల సమన్వయకర్త సాకే శైలజానాథ్. రాష్ట్ర ప్రజల కోసం జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని ఆ జనానికి సేవ చేయడం కోసం ఆయన నాయకత్వాన్ని బలపరచడం కోసం ఆయన ద్వారా ప్రజల క్షేమాన్ని కాపాడడం కోసం మనమందరం కృషి చేయాలని మాజీ మంత్రి సింగనమల నియోజకవర్గం సమనయకర్త డా. సాకే శైలజనాథ్ పిలుపునిచ్చారు.

### శింగణమల నియోజకవర్గం:

సింగనమల మండల కేంద్రంలోని రామాలయంలో జూన్ 4వ తేదీ వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టనున్న "వెన్నుపోటు దినం " నిరసన కార్యక్రమం పై మండల వైసిపి నాయకులు, కార్యకర్తలతో సాకే శైలజనాథ్ సమావేశం నిర్వహించారు. అనంతరం "వెన్నుపోటు దినం" పోస్టర్ ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. డా. సాకే శైలజనాథ్ మాట్లాడుతూ.. విద్యారంగంలో మంత్రి నారా లోకేష్ అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. రెడ్ బుక్ పేరుతో వైస్సార్సీపీ నాయకులను, కార్యకర్తలను భయపెట్టిస్తే భయపడడానికి ఎవ్వరులేరన్నారు. రెడ్ బుక్ టిడిపి పార్టీని ముంచుతుందన్నారు. తెనాలిలో నడిరోడ్డుపై యువకులను పోలీసులు కొడితే వాటిని చూసి వైసిపి నాయకులు భయపడతారని అలాంటి వాటికి ఎవ్వరు బయపడరన్నారు. కూటమీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రజల కోసం ఎంతదూరం అయిన వెళ్తామన్నారు. అధికారం కోసం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మహానాడులో చెప్పిన శాసనాలతో టిడిపి మరోసారి మోసం చేస్తుందన్నారు. అసలు శాసనాలు అంటే ఏమిటో టిడిపి సమాధానం చెప్పాలన్నారు. నియోజకవర్గంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని కట్టిన వైసిపి ఫ్లెక్సీలను చింపడం దారుణం అన్నారు. అదే మేము చింపితే చెప్పుకోడానికి ఏమి ఉండదని ఎద్దేవచేశారు. పరిపాలన చేయకుండ రేకులకుంట గ్రామంలో వైస్సార్సీపీ జెండా కట్టను, ఫ్లెక్సీలను పీకడానికి మాత్రమే టిడిపి పాలన చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని జూన్ 4వ తేదీ నార్పల మండలంలో " వెన్నుపోటు దినం" నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైయస్ఆర్సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలగా నసనకోట 'ఎంజేపీ'

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత హామీ

బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

బీసీల ద్రోహి జగన్... బీసీల పక్షపాతి సీఎం చంద్రబాబు

ఎమ్మెల్యే పరిటాల సునీతపై మంత్రి సవిత ప్రశంసలు

10 ఎకరాల స్థలంతో పాటు ఏసీలు, ఫ్యాన్లు అందజేశారని కొనియాడిన మంత్రి సవిత





రాప్తాడు, (కదిలించే వార్త) జున్ 01: రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. నసనకోటలోని ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి మంత్రి సవిత ఆదివారం సందర్శించారు. తరగతి గదులను, విశ్రాంతి గదులను, కంప్యూటర్ ల్యాబ్స్, వంటగది, బాత్రూమ్ లను, మరుగుదొడ్లను పరిశీలించారు. పది ఎకరాల సువిశాల ప్రాంగణంలో మౌలిక వసతులతో కూడిన ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల నిర్మించడంపై మంత్రి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి మంత్రి సవిత మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఎంజేపీ స్కూళ్ల నిర్మాణానికి తమ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో రామగిరి మండలం నసనకోటలోని ఎంజేపీ బాలికల పాఠశాలను పది ఎకరాల్లో నిర్మించారన్నారు. ఈ స్కూల్ నిర్మాణానికి దివంగత టీడీపీ నాయకుడు, మాజీ మంత్రివర్యులు కీ శే పరిటాల రవీంద్ర పేరున ఆయన సతీమణి, ఎమ్మెల్యే పరిటాల సునీత పది ఎకరాలు భూమి అందజేయడంపై మంత్రి సవిత సునీతను అభినందించి హర్షం వ్యక్తంచేశారు.

### జూనియర్ కాలేజీగా అప్ గ్రేడ్

కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను నిర్మించారని మంత్రి సవిత తెలిపారు. ఇంటర్ విద్యకు కావాల్సిన అన్ని వసతులు, సౌకర్యాలు కూడా ఉండడంతో, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోరిక మేరకు నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను జూనియర్ కాలేజీగా అప్ గ్రేడ్ చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులంతా ఇంటర్ విద్య కూడా ఇక్కడే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

### బీసీల ద్రోహి జగన్... బీసీల పక్షపాతి చంద్రబాబు

రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు, హాస్టళ్లను ఏర్పాటు చేసిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న గురుకుల పాఠశాలలన్నీ టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే ఏర్పాటయ్యాయన్నారు. 2014-19 మధ్య అప్పటి తమ ప్రభుత్వం కొత్త గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడంతో, వాటికి శాశ్వత భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ తరవాత వచ్చిన జగన్... అప్పటికే 70 %-% 80 శాతం మేర పూర్తయిన శ్రీకాకుళం, మడకశిర, పులివెందుల... ఇలా పలు చోట్ల ఎంజేపీ స్కూళ్ల భవన నిర్మాణాలను పట్టించుకోలేదన్నారు. అధికారంలోకి రాగానే, సీఎం చంద్రబాబునాయుడు ఎంజేపీ స్కూళ్ల భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారన్నారు. బీసీల ద్రోహి జగన్ అయితే, బీసీల పక్షపాతి సీఎం చంద్రబాబు అని మంత్రి సవిత తెలిపారు.

### ఎమ్మెల్యే సునీతపై మంత్రి సవిత ప్రశంసలు

రాప్తాడులో బీసీ బిడ్డల విద్య కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీతను మంత్రి సవిత ప్రశంసించారు. తన భర్త, దివంగత నేత కీ శే పరిటాల రవీంద్ర గారి పేరు మీద ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల నిర్మాణానికి పది ఎకరాలు భూమి అందజేశారన్నారు. కేవలం స్థలం మాత్రమే ఇవ్వడం కాకుండా, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా సొంత నిధులతో తరగతి గదుల్లో ఏసీలు, ఫ్యాన్లు, ఫ్రిజ్ లు, స్టవ్ లు, వంట పాత్రలు లాంటి నిత్యావసరాలు సైతం ఏర్పాటు చేశారని మంత్రి సవిత కొనియాడారు. అంతకుముందు ఎంజేపీ స్కూల్ ను పరిశీలించడానికి వచ్చిన మంత్రి సవితకు, ఎమ్మెల్యే పరిటాల సునీతకు విద్యార్థినులు, ఉపాధ్యాయ సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ట్రంకు పెట్టెలు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా సంహిత

# మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

### ముఖ్య అతిథిగా పాల్గొని హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం అర్బన్, (**కదిలించే వార్త) జూన్ 01:** అనంతపురం నగరంలోని సాయి నగర్ 3వ క్రాస్‌లో నూతనంగా ప్రారంభించిన సంహిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే శ్రీ దగ్గుపాటి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కటింగ్ చేసి, జ్యోతి ప్రజ్వలనతో హాస్పిటల్‌ను అధికారికంగా ప్రారంభించారు. అనంతపురం డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఈబీదేవి, కాంగ్రెస్ నేత దాదా గాంధీ, తదితరులు పాల్గొన్నారు. ఈ హాస్పిటల్ ప్రారంభం ద్వారా అనంతపురం ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని, స్థానిక వైద్య రంగంలో ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణించబడుతోందని ఆసుపత్రి యాజమాన్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, సంహిత హాస్పిటల్ డైరెక్టర్లు డిఆర్ రవి, శ్రీనివాస్, శాలి, దాదా గాంధీ, జీఎస్ ప్రసాద్, మోహన్ జార్జ్, మాథ్యూస్, జార్జ్, జవహర్, భాషా మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## సుధాకర్ యాదవ్ ను

# పరామర్శించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





అనంతపురం అర్బన్, (**కదిలించే వార్త) జూన్ 01:** ఇటీవల ఒక సర్జరీ అనంతరం అనంతపురం నగరంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్ ను అనంతపుర శాసనసభ్యులు దగ్గుపాటి పరామర్శించారు. ప్రస్తుత సుధాకర్ యాదవ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా

# రేషన్ బియ్యం పంపిణీ చేయాలి




వేంపల్లె (**కదిలించే వార్త) జూన్ 01:** కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా డీలర్లు రేషన్ బియ్యాన్ని ప్రజలకు పంపిణీ చేయాలని మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి ఎస్పీ జయరామిరెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలోని మైయిన్ బజార్ లో మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, చింతలమడుగుపల్లెలో టిడిపి జిల్లా కార్యదర్శి ఎస్పీ జయరామిరెడ్డిలు రేషన్ షాపుల్లో బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నట్లు చెప్పారు. ప్రజా పంపిణీ వ్యవస్థను పాత పద్ధతిలోనే రేషన్ సరుకులను పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలు కూడ పాత పద్ధతిలోనే రేషన్ బియ్యం సరఫరా చేయాలని కోరడంతోనే ప్రభుత్వం రేషన్ షాపుల వద్దనే బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇంటింటికీ బియ్యం సరఫరా అని చెప్పి ఒక ఇంటికి కూడ సక్రమంగా బియ్యం పంపిణీ చేయలేదని చెప్పారు. డీలర్లు తూకాల్లో మోసం చేయకుండా బియ్యం పంపిణీ చేయాలని కోరారు. ప్రతి నెల ప్రతి డీలరు ప్రభుత్వం ఆదేశాలు కేటాయించిన సమయంలో తప్ప కుండా బియ్యం సరఫరా చేయాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, డీలరు సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య, నాగిరెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ మేదర రవి కుమార్, రామాంజనేయులు, రామస్వామి, రమణ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన మహిళ ఆచూకి తెలిస్తే సమాచారం ఇవ్వండి



వేంపల్లె (**కదిలించే వార్త) జూన్ 01:** వేంపల్లెకు చెందిన పఠాన్ వాహిద (50)అనే మహిళ అదృశ్యం అయ్యిందని ఆచూకి తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ నర్సింహులు తెలిపారు. వేంపల్లెలోని ఉర్దూ షాదీఖానా సమీపంలో నివాసం ఉంటున్న పఠాన్ వాహిదా అనే మహిళ మే 30వ తేదిన మధ్యాహ్నం 12 గంటలకు ఇంటి నుండి వెళ్లి పోయినట్లు చెప్పారు. మూడు రోజులు అవుతున్నా ఆచూకీ లేదని కాబట్టి ఎవరికైనా మహిళా ఆచూకి దొరికితే వేంపల్లె పోలీసు స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు!

### సిఐ నర్సింహులు




వేంపల్లె (**కదిలించే వార్త) జూన్ 01:** ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగిస్తే అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకొంటామని సిఐ నర్సింహులు చెప్పారు. ఆదివారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ పై తొపుడు బండ్ల వ్యాపారులుకు సూచనలు ఇచ్చారు. అలాగే వాహనాలను తనిఖీ చేసి రికార్డులు లేని వాటికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనాలకు రికార్డులు సక్రమంగా ఉండాలని చెప్పారు. రికార్డులు లేని వాహనాలకు జరిమానాలు విధించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. లైసెన్సులు కలిగిన వారు మాత్రమే వాహనాలను నడపాలని చెప్పారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం చేయండి



వేంపల్లె (**కదిలించే వార్త) జూన్ 01:** వేంపల్లెలోని అమ్మవారిశాల వీధికి చెందిన మేడా సురేష్ అనే నా భర్తకు హై బిపితో బ్రెయిన్ స్ట్రోక్, బ్లడ్ లీకేజీకి దారితీసిందని వాటిని వైద్యం చేసేందుకు ఆర్థిక సహాయం చేయాలని సురేష్ సతీమణి విజయలక్ష్మి కోరారు. మూడు రోజుల క్రితం హై బిపితో బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో బెంగళూరు లోని సెయింట్ జోసెఫ్ ఆసుపత్రిలో సురేష్ చికిత్స పొందుతున్నాడు. తల శస్త్రచికిత్స కోసం వైద్య ఖర్చులకు రూ 15 లక్షలు అవుతుందని వైద్యులు చెప్పారని తెలిపారు. అంత మొత్తం తమ వద్ద లేవని అన్నారు. నా భర్తను కాపాడుకొనేందుకు ప్రాణ దాతలు సహకరించాలని కోరారు. తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ఆర్థిక సహాయం చేసిన వారిని తాము మరిచి పోమని తెలిపారు. ఆర్థిక సహాయం చేసే ప్రాణ దాతలు 9866854919, 8309267025, 9866758484 నెంబర్లుకు ఫోన్ ఫే చేయాలని కోరారు.

## పాములూరు హెచ్‌ఎంగా సౌభాగ్య లక్ష్మి



వేంపల్లె (**కదిలించే వార్త) జూన్ 01:** మండలంలోని పాములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా సౌభాగ్య లక్ష్మిని జిల్లా విద్యాశాఖ అధికారులు నియమించారు. తాళ్ళపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న సౌభాగ్య లక్ష్మిని ఇటివల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో పాములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పదోన్నతిపై బదిలీ చేశారు. ఈ మేరకు ఆదివారం పాములూరు హెచ్‌ఎంగా సౌభాగ్య లక్ష్మి పదవి బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు నాగ సుబ్బారెడ్డి ఆమెకు బాధ్యతలు స్వీకరించారు. ఈమె ఇదే పాఠశాలలో 8 సంవత్సరాల పాటు ఉపాధ్యాయురాలుగా పని చేసి అదే పాఠశాలకు హెచ్‌ఎంగా వచ్చారు. ఈకార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక చక్రాయపేట మండల కన్వీనర్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యాయులు టివి రమణ పాల్గొన్నారు.

# కూటమి వచ్చాకే రేషన్ బియ్యం అక్రమ రవాణాకు చెక్ పడింది

### రేషన్ బియ్యం ప్రతి పేదవాడికి
### కచ్చితంగా అందాల్సిందే
### ఎక్కడ తప్పు జరిగినా చర్యలు తప్పవన్న
### ఎమ్మెల్యే పరిటాల సునీత
### నసనకోట, మేడాపురం పంచాయతీలలో పాత
### విధానంలో రేషన్ పంపిణీ ప్రారంభం
### ఈ-పాస్ మిషన్లతో
### అవినీతికి అడ్డుకట్ట వేశామన్న సునీత





రాప్తాడు నియోజకవర్గం, (**కదిలించే వార్త) జూన్ 01:** కూటమి ప్రభుత్వం వచ్చాకే.. రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు చెక్ పడిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోటలో మరియు చెన్నేకొత్తపల్లి మండలం, మేడాపురంలో ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన పాత విధానంలో రేషన్ పంపిణీని ప్రారంభించారు. పేదలకు ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా రేషన్ అందజేశారు. అనంతరం 65ఏళ్లు పైబడిన వృద్ధుల ఇంటి వద్దకు వెళ్లి రేషన్ అందించారు. ఈకార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో వాహనాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నామని చెప్పి పెద్ద దోపిడీకి తెర లేపారన్నారు. దీని వలన ఇంటి వద్ద రేషన్ అందకపోతే.. చాలా మంది ప్రతి నెల రేషన్ తీసుకోలేకపోయారన్నారు. చాలా మంది కూలి పనులకు కూడా వెళ్లకుండా రేషన్ కోసం ఎదురు చూసే పరిస్థితి ఉండేదన్నారు. పైగా రేషన్ సరఫరా చేయకుండా దానిని పెద్ద ఎత్తున పక్కదారి పట్టించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయిలో సమీక్ష చేసి పాత విధానంలో రేషన్ పంపిణీ చేసేలా మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఏదైనా కొత్త విధానం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కానీ.. ఇబ్బందులు తీసుకురాకూడదన్నారు. గతంలో తాను పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఈ-పాస్ మిషన్లు తీసుకొచ్చామన్నారు. దీనిని అర్థం చేసుకునేందుకు ప్రజలకు కొంత ఇబ్బంది పడినా.. అవినీతి లేకుండా రేషన్ క్రమం తప్పకుండా అందించేందుకుఈ విధానం ఎంతగానో ఉపయోపడిందన్నారు. నేటికీ అదే విధానంలో రేషన్ పంపిణీ జరుగుతోందన్నారు. ఇక నుంచి నెలకు మొదటి 15 రోజులు ఉదయం, సాయంత్రం వేళల్లో సరుకులు పంపిణీ చేస్తారన్నారు. వికలాంగులు, వృద్ధులకు నేరుగా ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ అందిస్తారన్నారు. డీలర్లు ఎక్కడా చిన్న తప్పిదానికి కూడా అవకాశం ఇవ్వకూడదన్నారు. ప్రజలకు తూకాల్లో తక్కువ ఇస్తున్నారని ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇది పేద ప్రజల కోసం తీసుకొచ్చిన విధానమని.. ఎక్కడా ఇబ్బందులు కలిగించవద్దని ఎమ్మెల్యే సునీత అన్నారు....

# కూటమి ఏడాది పాలన ప్రచార ఆర్భాటమే..!

### ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యం
### జూన్ 4న 'వెన్నుపోటు దినం'ను విజయవంతం చేయాలి
### ప్రజలను భాగస్వామ్యం చేసుకుని నిరసన ర్యాలీ
### వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ
### వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్.. చంద్రబాబు
### కూటమి ప్రభుత్వ మోసాలపై గళమెత్తుదాం
### వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకుడు నరేష్‌రెడ్డి పిలుపు
### 'వెన్నుపోటు దినం' పోస్టర్లు ఆవిష్కరించిన వైఎస్ఆర్‌సీపీ నేతలు



అనంతపురం అర్బన్, (**కదిలించే వార్త) జూన్ 01:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కేవలం ప్రచార ఆర్భాటం తప్పితే సంక్షేమం, అభివృద్ధి ఎక్కడా కానరావడం లేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని మండిపడ్డారు. జూన్ 4వ తేదీన నిర్వహించనున్న 'వెన్నుపోటు దినం'కు సంబంధించి ఆదివారం నగరంలోని ఏ%-%7 కన్వెన్షన్‌లో ప్రజాప్రతినిధులు, వైసీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, నగర కమిటీలు, అనుబంధ సంఘాల్లోని నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు.. తొలి సంతకాలకు వన్నెతెచ్చిన నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. చంద్రబాబు ఇప్పటి వరకు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా అయ్యారని.. హామీలు ఇవ్వడం, కాలయాపన చేయడం ఆయనకు ఆనవాయితీగా మారిందన్నారు. గత ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలే కాకుండా 18 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని చెప్పారన్నారు. 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామన్న హామీని కూడా అమలు చేయలేదన్నారు. కేవలం పింఛన్లు మాత్రమే పంపిణీ చేస్తున్నారని, అందులో కూడా 11 నెలల్లో 3 లక్షలకు పైగా పింఛన్లకు కోత పెట్టారన్నారు. వైసీపీ హయాంలో 1.30 లక్షల మంది సచివాలయ ఉద్యోగాలు కల్పించామన్నారు. 2.50 లక్షలకు పైగా వాలంటీర్లను పెట్టి ప్రతి సంక్షేమ పథకాన్ని నేరుగా ప్రజలకు అందేలా చూశామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన చంద్రబాబు.. సంపద సృష్టి జరిగితేనే ఇస్తామనే ధోరణిలో వెళ్తున్నారని తెలిపారు.

### వ్యవస్థలను అడ్డుపెట్టుకుని అరాచకాలు

అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పేదల కోసం ఆలోచించే పార్టీ వైఎస్ఆర్‌సీపీ అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కూటమి ఏడాది పాలన అరాచకాలతో నిండిపోయిందన్నారు. వ్యవస్థలను హస్తగతం చేసుకుని వైసీపీ శ్రేణులే లక్ష్యంగా అక్రమ కేసులు బనాయిస్తున్నారి మండిపడ్డారు. గతంలో మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరితే.. ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి మద్యం దందా చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల ఆధ్వర్యంలోనే మద్యం మాఫియా కొనసాగుతోందని తెలిపారు. మద్యం షాపుల నుంచి ప్రతి నెలా ముడుపులు అందుతున్నాయని అన్నారు. కూటమి వైఫల్యాలు, దోపిడీని ప్రశ్నించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.




### సంక్షేమం ఎక్కడ? అభివృద్ధి జాడేది?

చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమం ఎక్కడుంది? అభివృద్ధి జాడేది? అని అనంత ప్రశ్నించారు. వైసీపీ హయాంలో అనంతపురంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పుడు ఉపాధి నిధులతో మినహా ఎక్కడైనా అభివృద్ధి పనులు జరుగుతున్నాయా? అని అన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులే ఇప్పుడు చేస్తున్నారని గుర్తు చేశారు. కూటమి పాలనలో ప్రచారం తప్పితే అభివృద్ధి లేదన్నారు. మహానాడుకు జనాన్ని తరలించాలని అనంతపురంలో ఓ టీడీపీ నాయకుడు సచివాలయ ఉద్యోగిని ఎంతగా దుర్భాషలాడారో అందరూ విన్నారన్నారు. ఈ ప్రభుత్వంలో పార్టీ కార్యక్రమాలకు ప్రజలను సమీకరించడానికి అధికారులను వాడుకుంటున్నారన్నారు.

### జూన్ 4న 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీ

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జూన్ 4వ తేదీన ఉదయం 10 గంటలకు అనంతపురంలోని పాతూరులో ఉన్న చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద నుంచి 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీ ప్రారంభం అవుతుందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. గాంధీ విగ్రహం, పవర్ ఆఫీస్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగుతుందని.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలను చైతన్యం చేసి నిరసన కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలన్నారు.




### వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మాయమాటలు చెప్పడం.. అధికారంలోకి వచ్చాక దాటవేయడం చంద్రబాబుకే చెల్లని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ హయాంలో అమలు చేసిన పథకాలన్నింటినీ రద్దు చేశారన్నారు. చంద్రబాబు చేస్తున్న మోసాలపై గళమెత్తుదామని, జూన్ 4న వెన్నుపోటు దినం నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోరాటాలు, చైతన్యానికి అనంతపురం మారుపేరు అని గుర్తు చేశారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం 'వెన్నుపోటు దినం' ర్యాలీకి సంబంధించి పోస్టర్లను ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విడుదల చేశారు.

# మూల్యాంకనంలో కూటమి ప్రభుత్వం ఘోర వైఫల్యం

### విద్యా శాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి
### పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి

వేంపల్లె (**కదిలించే వార్త) జూన్ 01:** పదోతరగతి పరీక్ష పత్రాల మూల్యాంకంలో కూటమి ప్రభుత్వం ఘార వైఫల్యం చెందిందని కాబట్టి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించడంలో టిడిపి కూటమి, వైసీపీ పార్టీలు రెండు దొందూ దొందేనని అన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో పాఠశాల విద్యలో మూడు రకాల పాఠశాలలు వుండేవని చెప్పారు. దీంతో విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అందరికీ అనుకూలంగా వుండేవని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఆరు రకాల పాఠశాలలుగా చేసిందని తెలిపారు. దానికి టిడిపి కూటమి ప్రభుత్వం తొమ్మిది రకాలుగా చేసిందని తెలిపారు. అందరికి అయోమయం, గందరగోళంలో పడివేసిందని అన్నారు.జగన్ ప్రభుత్వం పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమం రద్దు చేస్తూ జీవో 85 జారీ చేసిందని తెలిపారు. ఇది ఒక చారిత్రిక తప్పిదమని కాబట్టి తాము అధికారంలోకి వస్తే జీవో 85ను రద్దు చేస్తామని టిడిపి కూటమి ప్రజలకు హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారం లోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా జీవో 85 ఇప్పటి వరకు రద్దు కాలేదని అన్నారు. ఏ దేశం లో గానీ, ఏ రాష్ట్రం లో గానీ ఈ పరిస్థితి లేదన్నారు. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు ,ఒరిస్సా తదితర ఒరిస్సా తదితర రాష్ట్రాల్లో తెలుగు మాధ్యమం పాఠశాలలుండగా తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్ లో, పార్టీ పేరులోనే తెలుగు దేశం అని వున్న పార్టీ పాలనలో పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమం లేక పోవడం విడ్డూరం, సిగ్గు చేటు అన్నారు.ఎన్టీఆర్ ఆత్మ క్షోభిస్తుందని చెప్పారు. టిడిపి పేరును ఇంగ్లీష్ దేశంగా మార్చడం సమంజసంగా ఉంటుందని చెప్పారు. పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం లో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని చెప్పారు. 66,463 మంది విద్యార్థులు రీకౌంటింగ్ కు లేదా రీ వాల్యుయేసన్ కు అప్లై చేసుకోగా 11175 మంది మార్కుల్లో తేడా రావడం గమనార్హం అన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన రామి శెట్టి సాయి కుందనకు 34 మార్కులు రాగా రీవాల్యూ యేసన్ తర్వాత 93 మార్కులు వచ్చినట్లు చెప్పారు. దీనిని బట్టి మూల్యాంకనం ఎంత అస్తవ్యస్థంగా జరిగిందో అర్థమవుతోందని తెలిపిరు. విద్యార్థి జీవితం లో పదవ తరగతి కీలకం అన్నారు. తప్పులు జరిగితే విద్యార్థులు, వారి తల్లి దండ్రులు తీవ్ర మానసిక క్షోభకు గురి అవుతారని చెప్పారు. కాబట్టి లోకేష్ తనకు తానుగా భాధ్యత వహించి మంత్రి పదవికి రాజీనామా చేయాలి, లేకుంటే ముఖ్య మంత్రి లోకేష్ ను మంత్రి మండలి నుంచి తొలగించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.



# "సమాజం లో అన్ని ప్రజా సమూహాలు
# ఆరోగ్యం కోసం యోగాను అలవరచుకోవాలి "

### డి యం హెచ్ ఓ డా ఈ బి దేవి .
### అనంతపురం ఓపెన్ ఎయిర్ జైల్ ప్రాంగణం లో
### యోగాంధ్ర కార్యక్రమం 1 2 వ రోజు నిర్వహణ





అనంతపురం, (**కదిలించే వార్త) జూన్ 01:** అనంతపురం ఓపెన్ ఎయిర్ జైల్ ప్రాంగణం రెడ్డిపల్లి లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. - ?ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్ పి ఇలియాజ్ భాషా , డి యం హెచ్ ఓ .డా .ఈబి దేవి , సూపరింటెంట్ జైల్స్ రహమాన్ , జైలర్ నాగరాజ్ , మధుసూదన్ రెడ్డి ,చీఫ్ హెడ్ వార్డ్ దివాకర్ , ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్ ,యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజా, డెమో త్యాగరాజ్ ,డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్ , జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అనిల్ కుమార్, వారి సిబ్బంది, పాల్గొని యోగాసనాలు వేశారు. - ?ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ, యోగాంధ్ర నోడల్ అధికారి డా ఈ బి దేవి మాట్లాడుతు ఓపెన్ ఎయిర్ జైల్ అధికారులు సిబ్బంది , ఖైదీలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమని , సమాజం లో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశం తో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని ఒక నెల రోజులు పాటు నిర్వహించి ప్రజలందరికి నిత్య జీవితం లో యోగ ఒక భాగం చేయాలని ,ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని అములు చేయుచున్నావని , ప్రజలందరూ యోగ చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు అందరూ యోగాను సాధన చేయాలని యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ,జిల్లా లో యోగ కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శం చేస్తున్న జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ వి .ఐ ఏ ఎస్ , ఓపెన్ ఎయిర్ జైల్ లో జరగడానికి సహకరించిన సూపరిండెంట్ రహమాన్ కు ధన్యవాదాలు తెలిపారు.

జైపూర్‌లోని ఒక హెూటల్‌లోని స్పాలో రిసెప్షనిస్టుగా వృత్తి జీవితాన్ని ఆరంభించి.. అంచలంచెలుగా ఎదుగుతూ

# కొత్త సవాళ్లంటే ఇష్టం..





దేశవ్యాప్తంగా 75 'మేఘావి' వెల్‌నెస్ సెంటర్లను నెలకొల్పిన వాణిజ్యవేత్త మేఘన. వాటిద్వారా సుమారు 600 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. చిన్నప్పుడు లైంగిక వేధింపుల బాధితురాలైన మేఘన తాజాగా తన జీవిత కథ ఆధారంగా 'ది రైజ్ ఆఫ్ శక్తి' అనే పుస్తకాన్ని కూడా రచించారు. ఈ నేపథ్యంలో తన జీవిత, వృత్తి ప్రస్థానాలలో ఎదురైన సవాళ్లను, వాటిని ఎదుర్కొన్న తీరును 'నవ్య'తో పంచుకున్నారు. "మాది రాజస్థాన్‌లోని జైపూర్. మధ్యతరగతి ఉమ్మడి కుటుంబం. బాబాయ్‌లు, పిన్నిలు, అక్కలు, అన్నలతో ఇల్లంతా ఎప్పుడూ కళకళలాడుతూ ఉండేది. మా ఇల్లు చిన్నగానే ఉండేది... కానీ ఇంటి వెనక పెద్ద గార్డెన్ ఉండేది. దాంతో పిల్లలందరం ఎప్పుడు చూసిన చెట్ల మీద ఆడుకుంటూ ఉండేవాళ్లం. చిన్నప్పటి నుంచి నాకు చదువు అంటే చాలా ఇష్టం. అమ్మ, నాన్న కూడా ఆ ఇష్టాన్ని గుర్తించారు. జైపూర్‌లో ఒక ప్రముఖ స్కూల్లో జాయిన్ చేశారు. మా ఇంట్లో అలాంటి ఇంగ్లీషు మీడియం స్కూలుకు వెళ్లిన తొలి అమ్మాయిని నేనే! నా దురదృష్టమేమిటంటే- నాకు ఏడేళ్లు వచ్చేసరికి అమ్మ, నాన్న విడిపోయారు. నాన్నతో పాటు నేను ఉమ్మడి కుటుంబంలో ఉండిపోయాను. 1970, 80 దశకాలలో రాజస్థాన్‌లోని అనేక ప్రాంతాల్లో మహిళలకు అంత స్వేచ్ఛ ఉండేది కాదు. ఇంటి పనంతా అమ్మాయిలే చేయాల్సి వచ్చేది. మా ఇంట్లోని అమ్మాయిల్లో నేనే పెద్ద కాబట్టి వంటపని బాధ్యత నామీద పడింది. 13 ఏళ్ల వయస్సు వచ్చేనాటికి- ఇంట్లో ఉన్నవారందరికీ నేను వండాల్సి వచ్చేది.

## అదంతా ఒక పీడకల...

ఇక్కడ ఇంకో విషయాన్ని కూడా చెప్పాలి. మా ఇంటి పక్కనే ఇద్దరు అమ్మాయిలు ఉండేవారు. నేను వాళ్లింటికి ఆడుకోవటానికి వెళ్లేదాన్ని. నా స్నేహితురాళ్ల నాన్న నన్ను తాకరాని చోట్ల తాకుతూ ఉండేవాడు. అసభ్యకరమైన చేష్టలు చేస్తూ ఉండేవాడు. ఎవరితో చెప్పాలో కూడా తెలియని అమాయకత్వం నాది. ఈ లైంగిక వేధింపులు సుమారు ఏడేళ్ల పాటు సాగాయి. ఇప్పుడు ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే- అదంతా ఒక పీడకలలా అనిపిస్తుంది. బాల్యంలో జరిగిన అవాంఛనీయమైన సంఘటనలు మనస్సులో ముద్రపడిపోతాయి. అప్పుడే కాదు... ఇప్పుడు కూడా మన సమాజంలో ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉంటాయి. అందుకే తల్లితండ్రులు... ముఖ్యంగా తల్లులు తమ అమ్మాయిల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వారికి 'గుడ్ టచ్...బ్యాడ్ టచ్'ల గురించి చెప్పాలి. అనుకోని సంఘటనలు ఎదురయితే- ఎలా ఎదుర్కోవాలో శిక్షణ ఇప్పించాలి. సాధారణంగా ఇలాంటి విషయాల గురించి ఎక్కువగా ఎవరు మాట్లాడరు. కానీ ఎవరో ఒకరు ముందుకు వచ్చి మాట్లాడితే తప్ప - ఈ తరహా సమస్యలకు పరిష్కారం గురించి సమాజం ఆలోచించదు. అందుకే ఆ అనుభవాలను నా ఆత్మకథలో రాశాను. కొన్ని పాడ్‌కాస్టలలో కూడా మాట్లాడాను.

## స్ఫూర్తి వీరే...

తమకు ఎదురయిన అవాంతరాలను ఎదుర్కొని నిలబడే మహిళలంటే నాకు చిన్నప్పటి నుంచి చాలా గౌరవం. వాళ్లనే స్ఫూర్తిగా భావించేదాన్ని. జైపూర్ రాణి సాహిబా గాయత్రీ దేవి నెలకొల్పిన మహిళా పాఠశాలలోనే నేను చదువుకొన్నా. మనకు స్వాతంత్ర్యం రాకముందే మహిళలకు సాధికారత అవసరమని భావించి నెలకొల్పిన పాఠశాల అది. ఆమె ఫోటో చూసినప్పుడల్లా నాలో కొత్త శక్తి వచ్చేది. అలాంటి మరో వ్యక్తి ఇందిరా గాంధీ. నాన్నకు ఇందిరాగాంధీ అంటే ఇష్టం. ప్రధానిగా ఆమె చేసిన పనులన్నీ కథలు కథలు చెబుతూ ఉండేవాడు. పురుషులతో నిండిపోయిన రాజకీయాల్లో ఆమె తనదైన ముద్ర వేయగలగటం చాలా ఆశ్చర్యంగా అనిపించేది. వీరిద్దరితో పాటుగా మా చుట్టూ పక్కలే నివసించే అనేకమంది మహిళలు చాలా గొప్పగా అనిపించేవారు. వీరు పెద్ద పెద్ద పనులు చేయకపోవచ్చు. కానీ తమకు ఎదురయిన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేవారు. నాకు కూడా వాళ్ల మాదిరిగానే జీవించాలని ఉండేది. కానీ కొన్ని పరిస్థితుల వల్ల 18 ఏళ్ల వయస్సులో ఇల్లు వదిలి బయటకు వచ్చేశాను. ఒక స్కూల్లో టీచర్‌గా చేరాను. ఆ రోజుల్లో ఇల్లు గడవాలంటే నెలకు రూ.4 వేలు ఖర్చు అయ్యేది. వేసవి సెలవుల్లో మాకు జీతాలు ఉండేవి కావు. ఏదో ఒక పని చేయకపోతే రోజు గడవదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక రోజు ఓ స్నేహితురాలు ఒబెరాయ్ హెూటల్‌లో రిసెప్షనిస్ట్ ఉద్యోగం ఉందని చెప్పింది. వాస్తవానికి నా చిన్నప్పటి నుంచి ఎప్పుడూ పెద్ద హెూటల్‌కు వెళ్లి ఎరగను. బయట తినటం అసలు ఉండేది కాదు. హెూటల్‌లో ఉద్యోగం అంటే మొదట్లో చాలా భయం వేసింది. ఇంటర్వ్యూకి వెళ్లకూడదనుకున్నా. కానీ జీతం రాకపోతే పస్తులు ఉండాల్సిన పరిస్థితి. పెద్ద హెూటల్‌లో ఉద్యోగం వస్తే జీతం క్రమం తప్పకుండా ఇస్తారనుకున్నా. ఇంటర్వ్యూకి వెళ్లా. ఇంగ్లీషు మాట్లాడగలను కాబట్టి నన్ను ఎంపిక చేసుకున్నారు. వాళ్ల స్పాలోని ఫ్రంట్ ఆఫీసలో ట్రైనీగా చేర్చుకున్నారు. నెలకు నాలుగు వేలు జీతం. ఆ ఉద్యోగమే నా జీవితాన్ని మలుపు తిప్పింది.

## అంచలంచెలుగా ఎదుగుతూ...

ఉద్యోగంలో చేరిన కొత్తల్లో నాకు కొన్ని లక్ష్యాలు ఉండేవి. సగంలో మానేసిన డిగ్రీ పూర్తి చేయటం మొదటిది. ఆ తర్వాత ఇంకో మంచి ఉద్యోగం చూసుకొని మారిపోవటం రెండోది. పెళ్లి చేసుకొని... భర్త, పిల్లలతో ఆనందంగా జీవించటం మూడోది. మొదటి మూడు నాలుగేళ్లు ఈ లక్ష్యాల కోసమే పనిచేశాను. ఆ తర్వాత నాకు ఆ ఉద్యోగం నచ్చటం మొదలయింది. ఒక స్పాను ఎలా నడపాలి, దానిలో ఎలాంటి వస్తువులు ఉండాలి, కస్టమర్లకు ఎలాంటి సేవలు అందించాలి? అనే విషయాలు నాకు తెలియకుండానే నేర్చేసుకున్నాను. కొత్త కొత్త ఆవిష్కరణలు చేసేదాన్ని. ఆ తరువాత ఒబెరాయ్ నుంచి మరొక హెూటల్‌కి మారా. ఇలా అతి తక్కువ కాలంలోనే ఒక పెద్ద గ్రూప్‌నకు డైరక్టర్ ఫర్ ఆపరేషన్స్‌గా ఎదిగా. ఆ స్థాయికి చేరుకున్న తర్వాత- హెూటల్ పరిశ్రమలో నేను చేయగలిగింది ఏమి లేదనిపించింది. కొత్త సవాళ్లు కావాలనిపించింది. అలా ప్రారంభమయిందే 'మేఘావి వెల్‌నెస్ సెంటర్'.

## ఆ అపోహ చాలామందిలో ఉంది...

ఒకే ఒక బ్రాంచ్‌తో ప్రారంభమయిన 'మేఘావి'కి ప్రస్తుతం 75 సెంటర్లు ఉన్నాయి. త్వరలోనే ముంబాయి ఎయిర్‌పోర్టులో మా బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్నాం. వీటిలో దేని నిర్వహణనూ ఇతరులకు ఇవ్వలేదు. అన్నింటినీ మేమే దగ్గరుండి చూసుకుంటాం. ఇక్కడ ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పాలి. వెల్‌నెస్ సెంటర్ అంటే కేవలం మసాజ్‌లు మాత్రమే చేస్తారనే అపోహ చాలామందిలో ఉంది. అలసిపోయిన దేహానికి, మనస్సుకు సాంత్వన చేకూర్చేదే వెల్‌నెస్ సెంటర్. అలా సాంత్వన చేకూర్చడానికి అంతర్జాతీయంగా అనేక రకాల అత్యాధునిక సాంకేతిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. వాటి ద్వారా ఫలితాలు త్వరగా లభిస్తాయి. వీటిని మా సెంటర్ల ద్వారా మన దేశంలో కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నాం.. నా ఈ ప్రయాణంలో అనేకమంది సహకరించారు. వారి నుంచి అనేక కొత్త విషయాలు నేర్చుకున్నాను. నాకు ఎంతో అభిమానాన్ని పంచి ఇచ్చిన సమాజానికి తిరిగి ఇవ్వటానికి అనేక రకాలుగా నా వంతు కృషి చేస్తున్నా. ముఖ్యంగా చిన్నపిల్లలపై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా కొన్ని స్వచ్ఛంద సంస్థలతో కలిపి పనిచేస్తున్నా. అందరూ కలిసి కృషిచేస్తే ఈ సమస్యను తరిమివేయవచ్చని భావిస్తున్నా."

# కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో వైభవంగా

## నూతన వధూవరులకు పెళ్లి



కసాపురం, (కదిలించే వార్త) జున్ 01: కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ఈరోజు కనేకల్ గ్రామము చెందిన తండ్రి కుల్లాయి స్వామి కృష్ణవేణి వీరి కుమారుడు ప్రకాష్ వధువు వనిత వీరి వివాహము అంగరంగ వైభవంగా వధూవరుల పెద్దల సమక్షంలో ఆదివారం ఉ.7:30 ని.ల జరిగినది అనంతరం వధూవరులు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి అమ్మ వార్లను దర్శించి ఆశీస్సులు తీసుకొని బంధుమిత్రులు భక్తులు నిత్యాన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది అనంతరం వరుడు తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈరోజు మా కుమారుడు పెళ్లి లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో జరిగినందుకు ఎంతో ఆనందము సంతోషం కలిగింది అని మా జన్మ ధన్యమైందని అన్నారు శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఎంతో ప్రశాంతంగా ఉంది ఇక్కడ దేవస్థానం వారు పెళ్లికి కావలసిన అన్ని వసతులు కల్పించినందుకు మాకు అన్ని విధాలుగా సహకారం అందించిన ఆలయ ట్రస్ట్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు వధువు తల్లిదండ్రులు నంజప్పా పాపమ్మ మహా క్షేత్రంలో లో పెళ్లి జరిగినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు ఆలయ అర్చకులు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి ఆశీస్సులతో పాటు వారి వివాహ దాంపత్యం అన్యోన్యంగా సంతానం విద్య అష్ట ఆయురారోగ్యాలతో ఉంటారని అన్నారు ఆలయ ధర్మకర్త తలారి పరశురాముడు మాట్లాడుతూ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో పెళ్లిళ్లు చేసుకునే వారికి తక్కువ నగదు తో పెళ్లిళ్ల జరుగును కావున ప్రజలు భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో వధూవరుల బంధుమిత్రులు ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు శంకర్ ఆలయ ధర్మకర్త శకుంతలమ్మ శివ రత్న శశివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.





# పద్మశాలుల ప్రతిభకు ఘనత: విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం

శ్రీ మార్కండేయ స్వామి కళ్యాణ మండపంలో పద్మశాలి ప్రతిభ పురస్కారాల కార్యక్రమం ఘనంగా



అనంతపురం అర్బన్,(కదిలించే వార్త) జున్ 01: అనంతపురం నగరంలోని శ్రీ మార్కండేయ స్వామి కళ్యాణ మండపంలో ఆదివారం పద్మశాలి ప్రతిభ పురస్కార అవార్డుల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పద్మశాలి నగర అధ్యక్షులు దేవరకొండ నరసింహులు ఆధ్వర్యంలో, ప్రధాన కార్యదర్శి గోరంట్ల చలపతి, ధర్మకర్త బోడా సోమశేఖర్ సహకారంతో ఏర్పాటయ్యింది. కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు హాజరై మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహకర నగదు బహుమతులు అందజేశారు. మొదటి స్థానం పొందిన వారికి ?5000 రెండవ స్థానం పొందిన వారికి ?2000 మూడవ స్థానం పొందిన వారికి ?1000 సహా మెమొంటోలు అందజేశారు. అలాగే, కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు నోటు పుస్తకాలు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని, సత్ప్రవర్తనతో పద్మశాలుల పరంపరాగత విలువలు నిలబెట్టాలని కోరారు. కార్యక్రమంలో వేదికపై ప్రసంగించిన ప్రముఖులు: మెరువ శ్రీనివాసులు (విజ్ఞాన్ స్కూల్స్ అధినేత) డా. అవ్వారు గురు వంశీ కృష్ణ విజయరామరాజుజి గోరంట్ల శ్రీనివాసులు రాజా రంగయ్య దేవిరెడ్డి తిమ్మప్ప జానపాటి సత్యనారాయణ కొంతం శివరుద్ర (పేవా జిల్లా అధ్యక్షులు) చంద్రశేఖర్ (పేవా రాష్ట్ర కోశాధికారి) శీలా వెంకట స్వామి గుర్రం యుగంధర్ దేవిరెడ్డి రాము వేల్పుల సాయి కాలువ సుబ్బరాయుడు ఈ కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిని ఉత్సాహపరిచే విధంగా ఎంతో స్ఫూర్తిదాయకంగా కొనసాగింది.

# ఇంగ్లీష్ మీద పట్టు సాదిస్తేనే ఉజ్వల భవిష్యత్తు

## ఎస్.పి జగదీశ్



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జున్ 01: ప్రస్తుత పోటి ప్రపంచం లో పిల్లలు ఇంగ్లీష్ మీద పట్టు సాదిస్తేనే వారు అన్ని రంగాలలో రాణించగలిగి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జగదీశ్, ఐ.పి.ఎస్ అన్నారు. ఈ దినం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో పోలీస్ పిల్లల కొరకు డి.పి.ఓ క్యాంపు ఆఫీస్ లో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశం లో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా నిర్వహిస్తున్న క్యాంపు లో పిల్లలకు విద్యతో పాటు వినయం,సంస్కారం నేర్పించుటలో ఇటువంటి క్యాంపు లు ఎంతో ఉపయోగపడతాయని ముఖ్యంగా ఇంగ్లీష్ చదవడం,వ్రాయడం,మాట్లాడడం కొరకు సాయి ట్రస్ట్ వారు నెల రోజుల పాటు దాదాపు 100 మంది పిల్లలకు ఇంగ్లీష్ పేపర్ ను ప్రతి రోజు వారి సొంత నిధులతో ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అంతే కాకుండా పిల్లలతో చదివించడం, వ్రాయించడం తో పాటు ప్రతి రోజు ముఖ్యాంశాల మీద అవగాహనా కల్పించిన టీచర్ లను, పేపర్ ను అందించిన సాయి ట్రస్ట్ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ ను 50% రాయితీతో పేపర్ ను అందించిన ఇండియన్ ఎక్స్ప్రెస్ యాజమాన్యం ను మేనేజర్ సుంకర రమేష్ ను ఆయన అభినందించాడు. ఈ కార్యక్రమం లో సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్, సభ్యులు నారాయణ నాయక్,రాఘవేంద్ర,తదితరలు పాల్గొన్నారు.



# జిలేబీ పేరులో ట్విస్ట్..

## జలేబీలు - ఇమ్మర్తులు

కితాబ్ అల్ - తబిఖ్ (10వ శతాబ్ది), నియామత్ - నామా (13వ శతాబ్ది) వంటి గ్రంథాల్లో 'జలాబియా' అనే మిఠాయి ప్రస్తావన ఉంది. ఈ వంటకాన్ని గోధుమ పిండి, కోడిగుడ్లు, పాలు కలిపిన పిండితో పునుగులు వేగించి పంచదార పాకంలో ముంచి తయారు చేసేవారు. ఈ జలాబియా మనదేశానికి వచ్చేసరికే దక్షిణాదిలో ఇమ్మర్తి అనే వంటకం ఉంది! ఇమ్మర్తిని రెండు రకాలుగా చేసేవారు. దూదిలా రుబ్బిన మినప్పిండిని జంతికల మాదిరిగా వత్తి నూనెలో వేగించి, పాకంలో ముంచిన ఇమ్మర్తులు ఒకరకం కాగా, గోధుమపిండి, పెరుగు, నెయ్యి కలిపి జంతికలు వండి పాకంలో ముంచిన ఇమ్మర్తులు మరోరకం. ఆయుర్వేద గ్రంథాలు ఈ ఇమ్మర్తిని కుండలిని అని పేర్కొన్నాయి. జలాబియా ప్రాచుర్యంలోకి రావటంతో గోధుమపిండితో చేసిన ఇమ్మర్తిని 'జలేబీ' అని భారతీయులు పిల్చుకున్నారు. నిజానికి పర్షియన్ల జలాబియాకీ, భారతీయ జలేబీకీ తయారీలో గానీ, రంగు, రుచి, వాసన, ఆకారంలో గానీ అసలు పోలికే లేదు. అయినా, ఆహార చరిత్రకారులు జలేబీ పర్షియన్ల నుండే వచ్చిందని రాశారు. పేరు మాత్రమే స్వీకరించారు గానీ వంటకం మూలాలు పూర్తిగా భారతీయమైనవే! ఈ జలేబీ తెలుగువాళ్ల నోట జిలేబీగా మారింది. మహమ్మదీయుల పాలనలో మన భక్ష్యాలకు ప్రభువుల పేర్లు పెట్టడం పరిపాటిగా ఉండేది. మినప్పిండితో చేసిన ఇమ్మర్తిని తెలుగువాళ్లు జహంగీరు పేరుతో 'జాంగరీ' అన్నారు. ఉత్తరాదివాళ్లు జాంగరీని 'ఉరద్ కీ జలేబీ' అనే పిలుస్తారు నేటికీ! అక్బర్ పాదుషా పేరుతో ఏర్పడిన 'బాదుషా' కూడా అలాంటిదే! 1856 - 62లో బ్రిటీష్ గవర్నర్ జనరల్ చార్లెస్ కానింగ్ భార్య పేరుతో బెంగాలీలు ఒక స్వీటుకి 'లేడీకెనీ' అనే పేరు పెట్టారు. అందువల్ల, ఇమ్మర్తి / కుండలిని వంటకాన్ని 'జలేబీ'గా పిలవడంలో ఆశ్చర్యం లేదు. జిలేబీ పిండిని తయారు చేసేటప్పుడు గోధుమపిండిలో సగం పుల్లపెరుగు, పెరుగులో సగం నెయ్యి కలిపి బాగా నానబెడతారు. పెరుగులోని మంచి బ్యాక్టీరియా వలన ఇది ప్రోబయాటిక్‌గా మారుతుంది. అయితే, వేడి నూనెలో వేయించేసరికి ఈ బ్యాక్టీరియా నశించినా, పెరుగువల్ల వచ్చే క్యాల్షియంలాంటి పోషకాలు మాత్రం జిలేబీలో మిగిలిపోతాయి. జిలేబీని పెరుగుతో తింటే కోల్పోయిన ప్రోబయాటిక్ గుణాలు సంపూర్ణంగా అందు తాయి. అమీబియాసిస్, అతిసారం, కలరా, అసిడిటీ వంటి సమస్యలకు ఇది ఉపశమనం కలిగిస్తుంది. జిలేబీని ఉత్తరాది ప్రజలు ఉదయాన్నే పెరుగుతో తినడం శాస్త్రీయమే! జిలేబీని నూనెలో వేగించేటప్పుడు పెరుగులోని అమైనో యాసిడ్లు, గోధుమ పిండిలోని చక్కెర పదార్థాలు పరస్పరం రసాయన చర్య (మైలార్డ్ రియాక్షన్)కు లోనై జిలేబీ కాషాయ రంగులోకి మారుతుంది, కర కరగా అవుతాయి. వేడి పాకంలో ముంచిన తరువాత కూడా ఈ రియాక్షన్ కొనసాగుతుంది. అందుకే, జిలేబీని తగినంత రంగు రాగానే తీసేయాలి. మరీ నల్లగా మాడితే ఎక్రిలమైడ్ అనే హానికర రసాయనం ఉత్పత్తి అవుతుంది. ఉత్తరాదిలో నల్లగా మాడిన జిలేబీని 'కాలా జిలేబీ' అంటారు. ఇది హానికరమైన వంటకమే! ఆయుర్వేద గ్రంథాల్లో జిలేబీ గురించి ఇలా ఉంది - "ఏషా కుండలినీ నామ్నా పుష్టికాంతి బలప్రదా ధాతువృద్ధి కరీ వృష్యా రుచ్యా చక్షి ప్రతర్పణి" అని. జిలేబీ శరీరానికి పుష్టినిస్తుంది, కాంతిమంతం చేస్తుంది.

# తాలింపు నుంచి తండూరి దాకా...



"తాలితం భృష్టకం స్విన్నం శుష్కం
బహురసం స్మృతమ్
తాందూరం వంటితం చైవం శూల్యం చ పుటపాకస్య .."

పాకశాస్త్ర గ్రంథాల్లో వంటకాలకు తాలితం, భృష్టకం, స్విన్నం, శుష్కం, బహురసం, తందూరు, వంటితం, శూల్యం, పుటపాకం ఇలా అనేక పద్ధతులున్నాయి. ఇప్పుడు వాటి పేర్లను ఒకసారి గుర్తుచేసుకుందాం. తాలితం (ఫ్రైయింగ్): ఇది మూడు రకాలుగా ఉంటుంది: షాలో ఫ్రై: కొద్దిగా నూనె వేసి తాలింపు గింజలు వేగించటం. ఆరోగ్యానికి మేలు చేస్తుంది. డీప్ ఫ్రై: సమోసాలు, వడలు, పూరీల్లాంటివి ఎక్కువ నూనెలో వేగించటం. దీనివలన ఫ్రీరాడికల్స్, ఫ్రీ ఫ్యాటీ యాసిడ్స్ ఆ వంటకంలో చేరతాయి. ఆరోగ్యానికి హాని. పాన్ ఫ్రై: అట్లు, దోసెలు వంటివి పెనం మీద కొద్దిగా నూనె వేసి కాల్చడం. నూనె పరిమితంగా వాడితే ఆరోగ్యకరం. భృష్టకం (డ్రై రోస్టింగ్): నెయ్యి/నూనె లేకుండా భాండీలో వేగించటం భృష్టకం.

## ఇది రెండు రకాలు:

డ్రై రోస్టింగ్: నూనె లేకుండా వేరుశనగలు, జీలకర్ర లాంటి గింజల్ని లేదా అధాన్యాన్ని భాండీలో వేగించటం. టోస్టింగ్: బ్రెడ్, ఉల్లిపాయ ముక్కల్లాంటివి కొద్దిగా కాల్చడం. ఇది తేలికగా అరిగేలా చేస్తుంది. స్విన్నం (బాయిలింగ్/స్టీమింగ్): తగినన్ని నీళ్లు పోసి తక్కువ ఉష్ణోగ్రత వద్ద వండటం స్విన్నం. ఉదా: గంజివార్చిన అన్నం. ఇది ఆహారాన్ని అరిగేలా చేస్తుంది. స్టీమింగ్: ఇడ్లీ, కుడుముల వంటివి నీటి ఆవిరితో వండటం. పోషకాలు పదిలంగా ఉంటాయి శుష్కం (స్టిర్ ఫ్రైయింగ్): చాలా కొద్దిగా నూనె వేసి, తరిగిన కూరగాయలు వేసి మూతపెట్టి సన్నమంట మీద ఉమ్మగిలపెట్టడం. ఆరోగ్యకరమైన విధానం ఇది. బహురసం (సిమ్మరింగ్): ఎక్కువ నీళ్లలో ఎక్కువ కూరగాయముక్కలు లేదా మాంసం వేసి ఉడికించిన పులుసు లాంటివి! ఇది ఆరోగ్యకర విధానం. పాలలో బియ్యం వేసి పరమాన్నం కాయటాన్ని 'పోచింగ్' అంటారు. కూరగాయల ముక్కల్లో చింతపండు రసం పోసి పులుసుకూర ఉడికించటాన్ని 'స్ట్యూయింగ్' అంటారు. తందూరం: ఈ పేరు పర్షియన్ మూలాల్లోంచి వచ్చిందని చెప్తారు. కానీ, సంస్కృతంలో తండకః అంటే, తులసి కోటలాంటి చిన్న స్తంభాకృతి అని! ఈ ఆకారంలోని పొయ్యిలో మంట మీద నాన్, రోటీలను కాల్చే విధానాన్ని తందూరం అని పిలిచి ఉండవచ్చు. ఈ పద్ధతిలో వండినవి తేలికగా అరుగుతాయి. వంటితం (బ్రైజింగ్): కొద్దిగా నూనె వేసి సన్నసెగన బెండకాయ వేపుడు, చేమదుంపల వేపుడు లాంటివి వేగించే ప్రక్రియ. శూల్యం (బార్బెక్యూ): శూలానికి లేదా కడ్డీకి మాంసం ముక్కల్ని గుచ్చి మంట మీద కాల్చటం. ఇది బార్బెక్యూ వంట పద్ధతి. ఆదిమ మానవుడు అనుసరించిన విధానం ఇది! మాంసం తేలికగా అరుగుతుంది. దీన్ని బిబిక్యూ అని, బాబీ అని ముద్దుగా పిలుస్తున్నారిప్పుడు. పుటపాకం (పిట్ బార్బెక్యూ): భూమిలో గుంట తీసి వంటపదార్థాలను కాల్చే విధానం పిత్తలకుండు పద్ధతి. ఇన్ని పద్ధతులున్న సంస్కృతిలో ఈ వంటకాలన్నింటికీ తగిన పేర్లు ఉన్నాయి. ఈ పదాలు తిరిగి వంటింట్లోకి రావాలంటే వాటి గురించిన అవగాహన అవసరం. డీప్ ఫ్రై, గ్రిల్లింగ్, బేకింగ్ అన్నవే కాదు, తాలితం, స్విన్నం, భృష్టకం కూడా మన ఆహార కథను చెబుతున్నాయి!



- డా. జి వి పూర్ణచందు, 94401 72642

## ఆలూ టిక్కా పిజ్జా

కావలసిన పదార్థాలు: ఆలూ (ఉడికించి, మెత్తగా చేసింది)- రెండు, మొక్కజొన్న పిండి -పావు స్పూను, మిరియాల పొడి - పావు స్పూను, చిల్లీ ఫ్లేక్స్ - స్పూను, పిజ్జా సాస్- రెండు స్పూన్లు, ఉల్లి, టమాటా - అర కప్పు, క్యాప్సికమ్ - అర కప్పు, స్వీట్ కార్న్ - పావు కప్పు, ఛీజ్ - స్పూను, ఉప్పు, నూనె - తగినంత. తయారుచేసే విధానం: ఓ పెద్ద గిన్నెలో ఆలూ, మొక్కజొన్న పిండి, అర స్పూను చిల్లీ ఫ్లేక్స్, మిరియాల పొడి వేసి అన్నీ బాగా కలపాలి. చేతులకి కాస్త నూనె పూసుకుని మెత్తగా చేసిన ఆలూను ముద్దలుగా చేసుకుని అరచేయి అంత సైజ్‌లో చిన్న రొట్టెలా వత్తుకోవాలి. ఈ రొట్టెలన్నింటినీ నూనెలో అటూఇటూ దోరగా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. ఒక్కోదాని మీద పిజ్జా సాస్‌ను పూసి, ఉల్లి, క్యాప్సికమ్, టమాటా, స్వీట్‌కార్న్, చిల్లీ ఫ్లేక్స్ వేసి పెనం మీద రెండు నిమిషాలపాటు వేడిచేస్తే ఆలూ టిక్కా పిజ్జా రెడీ. కావలసిన పదార్థాలు: కీరా - ఒకటి, కరివేపాకు - ఎనిమిది ఆకులు, పుదీనా - ఎనిమిది ఆకులు, పచ్చి లేదా ఎండు ఉసిరి- ఒకటి, రాతి ఉప్పు- కొంచెం, నీళ్లు - గ్లాసు, జీలకర్ర - పావు స్పూను. తయారుచేసే విధానం: కీరాను ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఈ ముక్కలతో పాటు అన్ని పదార్థాలను కలిపి స్మూతీ చేసుకోవాలి. గ్లాసు నీళ్లను జతచేసి మిక్సీలో వేసి, వడగడితే కీరా- కరివేపాకు జ్యూస్ సిద్ధం. మండే ఎండలలో చక్కని ఉపశమనం ఇది.

# ఐపీఎల్ ఫ్రాంఛైజీలకు భారీ షాక్!..



ఢిల్లీ క్యాపిటల్స్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. ఆ జట్టు స్టార్ బౌలర్, ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ 2025 2025)లో మిగిలిన మ్యాచ్‌లకు దూరం కానున్నట్లు తెలుస్తోంది. కాగా భారత్- పాకిస్తాన్ ) మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో క్యాష్ రిచ్ లీగ్‌ను తాత్కాలికంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే.

### అలిసా హేలీతో కలిసి

ఈ క్రమంలో కొంతమంది విదేశీ ఆటగాళ్లు స్వదేశాలకు తిరిగి వెళ్లిపోయారు. ఇందులో స్టార్క్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. తన భార్య అలిసా హేలీతో కలిసి ఈ పేస్ బౌలర్ సిడ్నీకి చేరుకున్నాడు. అయితే, అక్కడి స్థానిక మీడియాతో మాట్లాడేందుకు అతడు నిరాకరించాడు.

### భారత్‌కు తిరిగి వెళ్లడు!

ఈ నేపథ్యంలో స్టార్క్ మేనేజర్ స్పందిస్తూ.. ఐపీఎల్-2025 పునః ప్రారంభమైనా స్టార్క్ భారత్‌కు తిరిగి వెళ్లే అవకాశం లేదని ఆస్ట్రేలియా నైన్ న్యూస్‌కు తెలిపాడు. దీంతో మిగిలిన మ్యాచ్‌లలో ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్క్ సేవలను కోల్పోనున్నట్లు తెలుస్తోంది.

### వారు కూడా దూరమే..!

ఇక మెల్‌బోర్న్ వార్తా పత్రిక 'ది ఏజ్' కథనం ప్రకారం.. ఒకవేళ తమ ఆటగాళ్లు తిరిగి ఇండియాకు వెళ్లవద్దని నిర్ణయించుకుంటే.. క్రికెట్ ఆస్ట్రేలియా (%జూా%) వారికి పూర్తి మద్దతుగా ఉండనుంది. కాగా స్టార్క్‌తో పాటు ఆసీస్ కెప్టెన్, సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్లు ప్యాట్ కమిన్స్, ట్రవిస్ హెడ్ కూడా తిరిగి భారత్ రాకపోవచ్చు.

### ఫైనల్ ఆడాలి

ఇప్పటికే సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా నిష్క్రమించింది. మరోవైపు.. మే 16 నుంచి ఐపీఎల్-2025 తిరిగి మొదలైనా.. మే 30న ముగుస్తుందనే వార్తలు వస్తున్నాయి. అయితే, జూన్ 11 నుంచే ఆస్ట్రేలియా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్-2025 ఫైనల్ ఆడాల్సి ఉంది. ఇంగ్లండ్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగే ఈ మెగా మ్యాచ్‌కు ఆటగాళ్లు ముమ్మరంగా ప్రాక్టీస్ చేయాల్సి ఉంటుంది. ఇలాంటి తరుణంలో భారత్‌కు వెళ్లి వచ్చి.. వెంటనే మళ్లీ ఈ మ్యాచ్‌కు సిద్ధం కావడం కాస్త కష్టంగా మారుతంది. ఈ నేపథ్యంలో కమిన్స్, హెడ్‌లతో పాటు స్టార్క్ కూడా స్వదేశంలోనే ఉండిపోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. మరోవైపు.. న్యూజిలాండ్ క్రికెటర్లు కూడా ఇప్పటికే స్వదేశానికి చేరుకోగా.. సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు మాత్రం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. మే 25 వరకు నిరభ్యంతర పత్రాల గడువు ఉంది.. కాబట్టి ఆ తర్వాతే ఆటగాళ్లను తిరిగి రమ్మని ఆదేశించే అవకాశం ఉంది.

### రూ. 11.75 కోట్ల భారీ ధరకు

కాగా.. ఐపీఎల్-2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ మిచెల్ స్టార్క్‌ను రూ. 11.75 కోట్ల భారీ ధరకు సొంతం చేసుకుంది. ఇప్పటికి అతడు 14 వికెట్లు పడగొట్టాడు. ఢిల్లీ తరఫున ఈ సీజన్‌లో టాప్ వికెట్ టేకర్‌గా ఉన్నాడు. మరోవైపు.. ఢిల్లీ పదకొండు మ్యాచ్‌లు పూర్తి చేసుకుని ఆరు గెలిచి పట్టికలో ఐదో స్థానంలో ఉంది. కాగా పంజాబ్ కింగ్స్‌తో గురువారం నాటి ఢిల్లీ మ్యాచ్ ఉద్రిక్తతల కారణంగా అర్ధంతరంగా ఆగిపోయిన విషయం తెలిసిందే.

## విరాట్ కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ తర్వాత

# భారత టెస్ట్ జట్టు ప్లేయింగ్ అంచనా!



భారత క్రికెట్ అభిమానులకు డిజప్పాయింట్ చేస్తూ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పిన విషయాన్ని తన సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించాడు. ఇది ఊహించినదే అయినప్పటికీ, భారత క్రికెట్‌కు ఇది ఒక పెద్ద లోటే. ఈ మధ్యనే రోహిత్ శర్మ కూడా టెస్ట్‌లకు గుడ్‌బై చెప్పగా, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మధ్యలో రవిచంద్రన్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో ప్రారంభమయ్యే ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో భారత జట్టు ఎలా ఉండబోతుందో చూద్దాం. ఇది నూతన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌కు ఆరంభం కూడా. దీంతో రాబోవు రోజుల్లో టీమిండియాకు ప్లేయింగ్ ఎలెవెన్ గురించి అంచనా మొదలైంది. రోహిత్, విరాట్ కోహ్లీ తర్వాత భారత జట్టు తుది ఎంపిక యషస్వి జైస్వాల్ ఇటీవలి ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో రెండు డబుల్ సెంచరీలు, మూడు అర్ధ శతకాలు సాధించిన జైస్వాల్ ఓపెనర్‌గా దాదాపుగా ఖాయం. 2. కె.ఎల్. రాహుల్ ఆస్ట్రేలియాలోని పర్త్ టెస్ట్‌లో జైస్వాల్‌తో కలిసి 201 పరుగుల భాగస్వామ్యం అందించి జట్టుకు విజయ బాట పట్టించాడు. ఇంగ్లాండ్‌లో సెంచరీ చేసిన అనుభవం కూడా ఉంది. నంబర్ 3 స్థానం కోసం ఉత్తమ ఎంపిక. కెప్టెన్‌గా అవకాశం రావొచ్చు. గబ్బా టెస్ట్‌లో చేసిన 91 పరుగులు ఇప్పటికీ గుర్తుంటాయి . అజింక్య రహానే / కరుణ్ నాయర్ ఇంగ్లాండ్‌లో ఎక్కువ అనుభవం ఉన్న రహానే లేదా ఇటీవల విజయ్ హజారే ట్రోఫీలో అద్భుత ప్రదర్శన చేసిన కరుణ్ నాయర్‌కి అవకాశం ఉండొచ్చు. 5. రిషభ్ పంత్ - వికెట్ కీపర్):ఇంగ్లాండ్‌లో రెండు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు చేసిన అనుభవం ఉన్న పంత్, లోయర్ మిడిల్ ఆర్డర్‌లో కీలకంగా మారతాడు.

బౌలింగ్ ఎంపికలు:

6. నితీష్ కుమార్ రెడ్డి టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్‌గా కూడా ఆడగల ఈ యువ ఆటగాడు, మధ్య మాధ్యం పేస్‌తో ఇంగ్లాండ్‌లో ప్రధాన ఆయుధంగా మారొచ్చు. 7. రవీంద్ర జడేజా : ఇంగ్లాండ్‌లో సెంచరీ చేయడం, మంచి బ్యాటింగ్ నైపుణ్యం ఉండటం వల్ల జడేజా కీలక పాత్ర పోషించవచ్చు. బౌలింగ్‌లో తన సగటు మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. 8. ప్రసిద్ధ్ క్రిష్ణా వికెట్లు తీయగల శక్తి ఉన్న ప్రసిద్ధ్ ఈసారి విదేశీ టెస్ట్ సిరీస్‌లో ఔట్‌స్టాండింగ్ ప్రదర్శన ఇవ్వవచ్చు. 9. మహ్మద్ సిరాజ్ 2021లో ఇంగ్లాండ్‌లో 23 వికెట్లు తీయడంతో తన ప్రభావాన్ని ఇప్పటికే చూపించాడు. లైన్, లెంగ్త్ కంట్రోల్‌తో పనిచేసే ఓ హార్డ్ వర్కింగ్ బౌలర్. 10. జస్ప్రీత్ బుమ్రా: ఆరోగ్యంగా ఉంటే బుమ్రా అనేది టీమ్‌కు బ్రహ్మాస్త్రం. స్వింగ్, సీమ్‌తో ఎవరినైనా కష్టపెడగల శక్తి ఉన్న ప్రధాన బౌలర్. 11. ఆకాశ్ దీప్ ఇటీవల ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌కు వ్యతిరేకంగా మంచి లైన్, లెంగ్త్‌తో ప్రభావం చూపించిన ఆకాశ్ దీప్, మరో అవకాశం కోసం సిద్ధంగా ఉన్నాడు. ఈ జట్టుతో భారత్ టెస్ట్ ఫార్మాట్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతోంది. కోహ్లీ, రోహిత్, అశ్విన్ లాంటి దిగ్గజాల రిటైర్మెంట్ తర్వాత యువతకు అవకాశాల వేదిక ఇది.

## కింగ్ రిటైర్మెంట్ తరువాత టెస్ట్ ల్లో

# టీమిండియాకు అతడి అవసరముంది..







విరాట్ కోహ్లీ టెస్ట్ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పిన నేపథ్యంలో, భారత జట్టు యొక్క ప్లేయింగ్‌లో అనేక మార్పులు అవసరం కావొచ్చు. కోహ్లీ సంవత్సరాలుగా భారత బ్యాటింగ్ క్రమంలో స్థిరంగా నిలిచిన నంబర్ 4 స్థానాన్ని భర్తీ చేయడం సులభం కాదు. ఈ కీలక స్థానానికి ఒక సమర్థులైన బ్యాట్స్‌మన్‌ను తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఇంగ్లాండ్ టూర్ కోసం అజింక్య రహానెను తిరిగి తీసుకోవాలా? అనే ప్రశ్న ఇప్పుడు అందరిలో వస్తోందిజ ఇది ఒక తాత్కాలిక నిర్ణయంగా భావిస్తే, అజింక్య రహానె సరైన ఎంపిక అవుతాడు. ఇటీవల ఇండియా రహానెను పక్కన పెట్టినప్పటికీ, కోహ్లీ, రోహిత్ శర్మ లేని సమయంలో రహానెను మళ్లీ పిలిపించాలనే ఆలోచన వాస్తవంగా ఉంది. 2025లో మంచి ఫామ్ చూపిస్తున్న రహానె, ముంబై తరఫున రెడ్ బాల్ క్రికెట్‌లో నిరంతరం ఆడుతున్నాడు. ఇంగ్లాండ్ పిచ్‌లు బ్యాటింగ్‌కు కష్టంగా మారలేదన్న దృష్టిలో, అతను పరిస్థితులకు తగినట్టుగా తగిన అనుభవంతో తేలికగా మ్యాచ్‌ను చక్కదిద్దగలడు. అతనికి ఇంగ్లాండ్‌లో టెస్ట్ ఆడిన అనుభవం ఉంది. 31 ఇన్నింగ్స్‌లలో 864 పరుగులు, సగటు 28.80 ఒక సెంచరీ, ఆరు అర్ధ శతకాలు ఉన్నాయి. అంతే కాదు విదేశాల్లో రహానే రికార్డు అద్భుతంగా ఉంది. ఫాస్ట్ బౌలింగ్ స్పిన్ అనే తేడా లేకుండా చక్కగా ఆడగలడు. ఒకనొక సమయంలో విరాట్ కోహ్లీ, పుజారా, రహానే టీమిండియాను టెస్టుల్లో మంచి స్థితిలో నిలిపారు. వారి బ్యాటింగ్ తోనే టీమిండియా టెస్టుల్లో సత్తా చాటింది.

తాజా కెప్టెన్‌కు తాత్కాలిక మద్దతుగా రహానె పాత్ర

రహానె కేవలం బ్యాట్స్‌మన్‌గానే కాకుండా, తన అనుభవంతో కొత్త కెప్టెన్‌కు తగిన సలహాలు ఇవ్వగలడు. అతను గతంలో విదేశీ టూర్‌లలో భారత జట్టుకు నాయకత్వం వహించాడు, భారత టెస్ట్ జట్టు డైనమిక్స్‌ను బాగా అర్థం చేసుకున్నవాడు. అతని శాంతమైన స్వభావం, నాయకత్వ నైపుణ్యం యంగ్ టీమ్‌కు అవసరం. ప్రస్తుతం ముంబై జట్టు కెప్టెన్‌గా కొనసాగుతున్న రహానె, యువ ఆటగాళ్లను నడిపించగలడని నమ్మకముంది. అంతే కాదు రహానే టీమ్ లో ఉండటంతో యువతరంతో కలిసి పోవడంతో పాటు వారికి అండగా నిలుస్తాడు. రహానేను ఎంచుకోవడం సెలెక్టర్లపై ఆధారపడి ఉంది. తాత్కాలికంగా స్థిరత కోసం అనుభవాన్ని తీసుకురావాలా? లేదా భవిష్యత్‌పై దృష్టి పెట్టాలా? రహానెను పిలిపించకపోయినా ఆశ్చర్యం కాదు. కానీ పిలవాలన్న ఆలోచన మాత్రం వారిని వేధించకమానదు. మొత్తంగా చెప్పాలంటే, కోహ్లీ లేని సమయంలో రహానె వంటి అనుభవజ్ఞుడి సాయం భారత జట్టుకు ఉపయోగపడే అవకాశముంది. కాని ఇప్పుడు బీసీసీఐ ముందు మరో ఆప్షన్ లేదు.

## కోహ్లీ రిటైర్మెంట్ వెనుక కారణాలు ఇవేనా?



టీమిండియా దిగ్గజ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి క్రికెట్ లోకానికి ఊహించని షాక్ ఇచ్చాడు. 14 ఏళ్ల పాటు టెస్టు క్రికెట్ ఆడటం గర్వంగా ఉందని చెబుతూ.. సల్లాగా ఒక సోషల్ మీడియా పోస్ట్‌తో అభిమానులను శోకసంద్రంలో ముంచేశాడు. ఇప్పటికీ ఇండియన్ టీమ్‌లో ఫిట్‌నెస్ విషయంలో నంబర్ వన్‌గా ఉన్న కోహ్లీ ఎందుకు రిటైర్మెంట్ ఇచ్చాడా అని క్రికెట్ అభిమానులు బాధపడుతున్నారు. రెండు రోజుల క్రితమే కోహ్లీ రిటైర్మెంట్‌పై లీకులు వచ్చాయి. నేను రిటైర్ అవుతాను అని కోహ్లీ బీసీసీఐకి చెప్పినట్లు, అందుకు బీసీసీఐ లేదు లేదు మరోసారి ఆలోచించు.. నువ్వు టీమ్‌లో ఉండాలని చెప్పినట్లు గుప్పుమన్నాయి. అవి నిజం కావొద్దని కోహ్లీ ఫ్యాన్స్ అంతా ప్రార్థనలు చేశారు. కానీ, చివరికి అదే నిజమైంది. విరాట్ కోహ్లీ టెస్ట్‌లుకు రిటైర్మెంట్ ప్రకటించేశాడు. ఈజీగా ఇంకో నాలుగైదేళ్లు ఆడతాడని అనుకుంటూ ఇలా ఉన్నపళంగా గుడ్‌బై చెప్పేశాడు. నిజంగానే కోహ్లీ తానే స్వయంగా నిర్ణయం తీసుకున్నాడా? లేదా దీని వెనుక ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో క్రికెట్ అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిజానికి గౌతమ్ గంభీర్ వచ్చిన తర్వాత టీమ్ అంతా అతలాకుతలం అవుతుందని చాలా మంది ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. నిజానికి ఛాంపియన్స్ ట్రోఫీ ఒక్కటి కాకుండా కోచ్‌గా గంభీర్ ట్రాక్ రికార్డ్ ఏమంతా గొప్పగా లేదు. బీజీటీ 2024-25లో దారుణ ఓటమి, న్యూజిలాండ్‌తో స్వదేశంలో మూడు టెస్టుల్లో క్వీన్ స్వీప్, శ్రీలంకలో వన్డే సిరీస్ ఓటమి ఇలా ఫేలవంగా సాగింది. కానీ, ఛాంపియన్స్ ట్రోఫీ గెలవగానే.. గంభీర్‌లో గర్వం, జట్టు శాసించే తత్వం బాగా పెరిగిపోయిందని క్రికెట్ అభిమానుల అంటున్నారు. అందుకు కారణం.. మొన్న రోహిత్ శర్మ రిటైర్మెంట్, ఇప్పుడు విరాట్ కోహ్లీ రిటైర్మెంట్. టీ20 వరల్డ్ కప్ 2024 తర్వాత వీరిద్దరితో పాటు జడేజా కూడా పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. యువ క్రికెటర్లకు అవకాశం ఇవ్వాలని, అలాగే టీ20 వరల్డ్ కప్ గెలిచిన మంచి సందర్భం చూసి వాళ్లు రిటైర్మెంట్ ప్రకటించారు. ఇన్ ఫ్యాక్ట్ కోహ్లీ ఇప్పటికీ టీ20ల్లోనూ అదరగొడుతున్నాడు. ఐపీఎల్ 2025లో అప్పుడే 500 ప్లస్ రన్స్ కొట్టేశాడు. చిన్న గ్రౌండ్‌లో ఏకంగా నాలుగు రన్స్ ఉరికాడు.. ఫిట్‌నెస్ ఇంకా ఫామ్ విషయంలో యువ క్రికెటర్ల కంటే బెటర్గా ఉన్నాడు. సరే టీ20 క్రికెట్ పోతే పోయింది.. టెస్టులు, వన్డేలు అన్న రోహిత్, కోహ్లీ ఆడతారు కదా అనుకున్నారు ఫ్యాన్స్. పైగా రోహిత్ నాలో ఇంకా చాలా క్రికెట్ మిగిలి ఉంది, కెప్టెన్సీ చేయడాన్ని ఎంజాయ్ చేస్తున్నాను, ఇంగ్లండ్‌తో రాణిస్తాను అని ప్రకటించిన కొన్ని రోజులకే రిటైర్మెంట్ ప్రకటించాడు. కనీసం ఇంకో నాలుగేళ్లు ఆడతాడు అని అనుకున్న కోహ్లీ కూడా ఇప్పుడు రిటైర్మెంట్ ప్రకటించాడు. కొన్ని రోజుల క్రితం వీళు చెప్పిందేంటి.. ఇప్పుడు జరుగుతుందేంటి..? కచ్చితంగా రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్ వెనుక కోచ్ గౌతమ్ గంభీర్ హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

## ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకోండి..

# మీ నాయకుడు తిరిగి వస్తున్నాడు!



2025 సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కి కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన రజత్ పాటిదార్ గాయం కారణంగా సస్పెన్షన్‌కు ముందు కనీసం రెండు మ్యాచ్‌లు మిస్ అయ్యే అవకాశముందని అంచనా వేయబడినప్పటికీ, సస్పెన్షన్ వారం అతనికి కోలుకునే సమయాన్ని కల్పించింది. నివేదిక ప్రకారం, పాటిదార్ గాయం నుంచి బాగా కోలుకుంటున్నాడు, మిగిలిన మ్యాచ్‌లకు పూర్తిగా అందుబాటులో ఉండే అవకాశం ఎక్కువగా ఉంది. మే 3న చెన్నై సూపర్ కింగ్స్‌తో చిన్నస్వామి మైదానంలో జరిగిన మ్యాచ్‌లో అతను వేలి గాయంతో బాధపడుతూ బయటకు వెళ్లాడు. %=జదీ% వైద్య బృందం అతనికి 10 రోజుల విశ్రాంతి అవసరమని సూచించింది. ఈ నేపథ్యంలో మే 16న లీగ్ తిరిగి ప్రారంభమైతే, పాటిదార్ పూర్తిగా ఫిట్‌గా ఉండే అవకాశాలు ఉన్నాయి. అయితే, ప్లేఆఫ్‌లు సమీపిస్తున్న తరుణంలో, అలాగే భారత్ జట్టు ఇంగ్లాండ్ పర్యటనను దృష్టిలో ఉంచుకుని, %=జదీ% యాజమాన్యం అతనిని త్వరగా బరిలోకి దించడంపై జాగ్రత్తగా ఉండవచ్చు. కావున, అతని గాయం పూర్తిగా తగ్గినా, జట్టుకు అతన్ని విశ్రాంతినివ్వడంపై ఆలోచించే అవకాశం ఉంది. అతను లేనప్పుడు, జితేష్ శర్మ తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఇదిలా ఉంటే, ఈ సీజన్‌లో %=జదీ% 11 మ్యాచ్‌ల్లో 16 పాయింట్లు సాధించి మంచి స్థితిలో ఉంది. లీగ్ తిరిగి ప్రారంభమైన తర్వాత ప్లేఆఫ్ అర్హత దాదాపు ఖచ్చితంగా కనిపిస్తోంది, ముఖ్యంగా టోర్నమెంట్ హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వేదికలకు మారితే, %=జదీ%కి సొంత మైదాన ప్రయోజనం లభిస్తుంది. అయితే, లీగ్ రీస్టార్ట్ సమయంలో వారి విదేశీ ఆటగాళ్ల లభ్యతపై ఇంకా స్పష్టత లేదు. ముఖ్యంగా, ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ జోష్ హాజిల్‌వుడ్ తిరిగి రాకపోవచ్చు అనే ఉన్నాయి. ఈ సీజన్‌లో 18 వికెట్లు తీసిన అతను %=జదీ%కి అత్యుత్తమ బౌలర్‌గా నిలిచాడు, కాబట్టి అతని లేకపోవడం జట్టుకు పెద్ద లోటే. అందువల్ల, టోర్నమెంట్ మళ్లీ ప్రారంభమయ్యే సమయంలో %=జదీ% అన్ని దిశలలో సమతూకం సాధించడం ఎంతో కీలకం కానుంది. కెప్టెన్ పాటిదార్ ఫిట్‌నెస్ నుంచి విదేశీ ఆటగాళ్ల లభ్యత వరకు, అనేక అంశాలు సీజన్ ముగింపు పై ప్రభావం చూపనున్నాయి. రజత్ పాటిదార్ తిరిగి జట్టులోకి వస్తే, అది కి మానసికంగా కూడా బలాన్నిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. అతని నాయకత్వం, మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్ స్థిరత జట్టుకు ఎంతో అవసరం, ముఖ్యంగా ప్లేఆఫ్ దశకు చేరుకుంటున్న ఈ కీలక సమయంలో. పాటిదార్ గైర్హాజరీలో జట్టు విజయాలు సాధించినా, అతని సమర్థవంతమైన నిర్ణయాలు, మ్యాచ్ పరిస్థితులను బట్టి జట్టును నడిపించే సామర్థ్యం మిగతా ఆటగాళ్లపై మంచి ప్రభావాన్ని చూపుతుంది. ఆటలో అతని సహజమైన శాంత స్వభావం, స్థిరమైన బ్యాటింగ్ నైపుణ్యం %=జదీ%కి విజయం వైపు నడిపించే కీలక అంశాలుగా మారే అవకాశముంది.

# 16 లేదా 17 నుంచి ఐపీఎల్!

న్యూఢిల్లీ: ప్రతీ వేసవిలో మెరుపు క్రికెట్ వినోదాన్ని పంచే ఐపీఎల్‌కు ఈసారి ఉద్రిక్త పరిస్థితుల సెగ తగిలింది. భారత్, పాక్‌ల మధ్య డ్రోన్ల యుద్ధంతో లీగ్‌ను వారంపాటు వాయిదా వేశారు. ఇపుడు తాజా కాల్పుల విరమణ నేపథ్యంలో పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్న బీసీసీఐ ఐపీఎల్ పునఃప్రారంభానికి ఏర్పాట్లు చేస్తోంది. ఈ వారాంతంలోనే ఆటను తిరిగి ప్రారంభించాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ నెల 16 లేదంటే 17 నుంచి ఐపీఎల్ మళ్లీ మొదలవనుంది. ఫైనల్ వేదికను కోల్‌కతా నుంచి అహ్మదాబాద్‌కు మార్చే యోచనలో బీసీసీఐ ఉంది. ఈ మార్పునకు వర్ష సూచనే కారణమని తెలిసింది. ఆటగాళ్ల సంసిద్ధత, విదేశీ ఆటగాళ్లను వెంటనే రప్పించే ఏర్పాట్లను వెంటనే పూర్తిచేయాలని రేపటికల్లా ఫ్రాంచైజీలన్నీ రెడీగా ఉండాలని బీసీసీఐ సూచించింది.

### అన్నీ డబుల్ హెడర్‌లేనా?

ఈ నెలాఖరుకల్లా ఐపీఎల్‌ను పూర్తిచేయాలని పట్టుదలతో ఉన్న లీగ్ పాలకమండలి మిగతా లీగ్ మ్యాచ్‌ల్ని డబుల్ హెడర్ (రోజూ రెండు మ్యాచ్‌ల చొప్పున)లుగా నిర్వహించే ప్రణాళికతో ఉంది.

### హైదరాబాద్‌లోనే ఆ రెండు ప్లే ఆఫ్స్



హైదరాబాద్ అభిమానులకు ఎలాంటి నిరాశలేకుండా ముందనుకున్న షెడ్యూల్ ప్రకారమే రెండు 'ప్లేఆఫ్స్' మ్యాచ్‌లు ఉప్పల్ స్టేడియంలోనే జరుగుతాయని ఐపీఎల్ వర్గాలు తెలిపాయి. తేదీలు మారినా... తొలి క్వాలిఫయర్, ఎలిమినేటర్ మ్యాచ్‌లు హైదరాబాద్‌లోనే నిర్వహిస్తారు. అయితే రెండో క్వాలిఫయర్ సహా ఫైనల్ పోరుకు వేదికైన కోల్‌కతాలోనే వాతావరణ సమస్యలు ఎదురవుతాయని తెలిసింది. ఈ నేపథ్యంలో విజేతను తేల్చే మ్యాచ్‌కు వర్షం అడ్డులేకుండా ఉండేలా అహ్మదాబాద్‌ను ఫైనల్ వేదికగా ఖరారు చేసే అవకాశముంది. మొత్తానికి సోమవారం షెడ్యూల్‌పై కసరత్తు పూర్తి చేస్తారని ఐపీఎల్ వర్గాలు తెలిపాయి.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710